
6



894.827092
SKI

# కృష్ణశాస్త్రి సన్మానోత్సవ సంచిక

హైదరాబాదు - 500 044.

With best compliments fro

Telephones | Res : 37857
off : 220140

Progressive En Company,

Engineers ... actors

8-3-320/A/1, Yellareddyguda,
HYDERABAD - 500 873

**Sri K. Sambasiva Rao**
*Managing Partner*

# శ్రీ దేవులపల్లి వేంకట కృష్ణ

# సన్మాన ప్రత్యేక సంచిక

ప్రముఖుల సందేశాలు, అభిప్రాయాలు,

కవితలు, వ్యాసాలు


DR. B.R.A.O.U. LIBRARY

Acc No. ...

894.827092

Call No. ... I


సంపాదకుడు

గండికోట సోమయాజులు

ప్రధాన కార్యదర్శి

వంశీ రామరాజు


DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11566

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
11566



ప్రచురణ

వంశీ ఆర్ట్ పబ్లికేషన్స్, వంశీ ఆర్ట్ థియేటర్స్

హైదరాబాదు - 500 044.

...దయం గం॥ 10-00 లకు

# శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి
# శ్రీమతి రాజహంస కృష్ణశాస్త్రి సన్మానోత్సవం

Dr. B.R.A.O.U. LIBRARY
Acc No. 115.66
Date 
Call No 894.827092

సన్మాన కర్తలు - ఆచార్య శ్రీ రాయప్రోలు సుబ్బారావు (దేవులపల్లి వారికి)

శ్రీమతి మాదిరెడ్డి సులోచన (శ్రీమతి రాజహంసగారికి)

ప్రారంభోపన్యాసం - శ్రీ టి. సుబ్బరామిరెడ్డి

సభాధ్యక్షులు - డా॥ సి. నారాయణరెడ్డి

ఉత్సవ సభాధ్యక్షులు - శ్రీ బి. యస్. రెడ్డి (వాస్తుశిల్పి)

ప్రత్యేక ఆహ్వానితులు - శ్రీ నార్ల వెంకటేశ్వరరావు

ఉపన్యాసకులు - డా॥ అరిపిరాల విశ్వం, శ్రీ నండూరి విఠల్,
శ్రీ పాలగుమ్మి విశ్వనాథం

V.R. NARLA MEMORIAL LIBRARY

## సాంస్కృతిక కార్యక్రమం

### దేవులపల్లి కృష్ణశాస్త్రి గీత మాలిక

డా॥ వింజమూరి అనసూయ; వింజమూరి సీతాదేవి; శ్రీ చిత్తరంజన్; శ్రీమతి వేదవతి ప్రభాకర్; శ్రీయుతులు కన్నారావ్; యం. వి. రామమూర్తి; కమలాకరరావు; కుమారి వి. మాలతీ లత; యం. వి. రమణకుమారి; దుర్గా విజయలక్ష్మి.

మరియు శ్రీమతి మాదిరెడ్డి సులోచన రచించిన **"డాక్టరేట్"** నాటిక

నిర్వహణ : వి. ఆర్. లంక

---

ముఖచిత్ర రచన : శ్రీ నందన

2



శ్రీ దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి గారు

## నివాళి



ఫాల్కే అవార్డ్ గ్రహీత

కీ॥ శే॥ బి. యన్. రెడ్డి గారికి

నివాళి



కీ॥ శే॥ ఘంటసాల వేంకటేశ్వరరావు గారికి



డా॥ సి. నారాయణరెడ్డి గారు
సభాధ్యక్షులు



శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గారు
ప్రత్యేక ఆహ్వానితులు




ఆచార్య శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు
సన్మానకర్త




శ్రీ ఎల్. మాలకొండయ్య
ప్రత్యేక సంచిక ఆవిష్కర్త



శ్రీ టి. సుబ్బరామిరెడ్డి
కార్యక్రమ ప్రారంభకులు



శ్రీ కె. వి భాస్కరరావు
మొమెంటోల బహూకరణ



శ్రీ బి. యస్. రెడ్డి (వాస్తుశిల్పి)
ఉత్సవ సంఘాధ్యక్షులు



శ్రీమతి వేదవతి ప్రభాకర్



శ్రీ యం. చిత్తరంజన్

# మా గురించి

ఔత్సాహిక కళాకారులలో నిబిడీకృతమైవున్న కళను ప్రోత్సహించాలనే ముఖ్య ఆశయంతో, 1972లో వంశీ ఆర్ట్ థియేటర్స్ ప్రారంభించబడి, ఇప్పటికి 52 వివిధరకాలైన కార్యక్రమాలను సమర్పించి, ఎంతోమంది రసిక హృదయాలలో చోటుచేసుకుంది. ఈనాడు వంశీ ఆర్ట్ కార్యక్రమం అంటే పదిమంది ఆసక్తి, ఆనందం కనపరుస్తున్నారు. ఆంధ్రదేశం ముఖ్య ప్రాంతాలలో బ్రాంచీలు నెలకొల్పి, ఇంత వరకు ఎవ్వరు ఇవ్వని బెస్ట్ ఎమెచూర్ సింగర్-లిటరరీ అవార్డ్స్" లను 1977 నుంచి ఇవ్వడం ప్రారంభించింది.

## ఉపశాఖలు

ఒక్క సాంస్కృతిక సాహితీ కార్యక్రమాలతోనే పరిమితంకాకుండా, ఈ సంస్థ ప్రజా జీవనంలో సంఘసేవలో, నిలబడే విధంగా వంశీ గ్రంథాలయాన్ని 1975 లో ప్రారంభించటం జరిగింది. ఈగ్రంథాలయాన్ని ప్రభుత్వం గుర్తించటం జరిగింది. తర్వాత బాలానందం, క్రీడారంగానికి సంబంధించి యూత్‌క్లబ్, పబ్లికేషన్స్ విభాగానికి సంబంధించి వంశీ ఆర్ట్ పబ్లికేషన్స్, ఘంటసాల గారి పేర ఘంటసాల స్మారక వంశీ సంగీత నృత్యకళాశాల, ఈ రోజు మహిళా విభాగంగా వంశీ మహిళా రిక్రియేషన్ క్లబ్ ప్రారంభించటం జరిగింది, అన్నిరంగాలకు చెందిన వారికి వంశీ ఆర్ట్స తన సేవను అందిస్తోంది.

## నేటి కార్యక్రమం

ఈరోజు వంశీ నిర్వహిస్తున్నది 8వ సన్మాన కార్యక్రమం (డా. బాలమురళీ, స్వరబ్రహ్మ శ్రీ కె. వి. మహదేవన్, రేడియో అన్నయ, అక్కయ్య, ఇల్లిందుల సరస్వతీదేవి, వేణుమాధవ్, డా. దాశరథి, స్వరవిరించి పెండ్యాల) అంటె వంశీకి—కృష్ణశాస్త్రిగారికి ప్రగాఢమైన మైత్రికి ఇది నిదర్శనం 1972 లో సంస్థ ప్రారంభించినప్పుడు వారి ఆశీస్సులు వ్యక్తిగతంగా పొందటం జరిగింది. ఈసన్మానం వంశీ ఆర్ట్స చేసుకొన్న అదృష్టం. సన్మానాలను విమర్శించే వారు నిరసించే వారు చాలా మంది వున్నారు అయితే మా ఉద్దేశ్యంలో సన్మానం చేయటంలో తప్పులేదు; అది వ్యాపారంగా మారనంత వరకు. మాసంస్థను గాని, మమ్మల్ని గాని ఎరిగి వున్నవారు మా కార్యక్రమాలను వ్యాపారంగా విమర్శించలేదు. వంశీఆర్ట్స ప్రస్తుతం ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న సంస్థ కూడా. ఆంధ్రదేశంలో ఎవ్వరికి దొరకని గౌరవం కృష్ణశాస్త్రి గారి సన్మానంతో వంశీ ఆర్ట్సకు దక్కినందుకు గర్విస్తున్నాం.

## ధన్యవాదాలు

మాటలు చెప్పేవారు చాలామంది వున్నారు ఇలాంటి సంస్థలకు మాటలు, ఓదార్పులు పనికిరావు, సంస్థమీద అభిమానం వుండి ఏదైనా సేవచేయటం, ఆసంస్థకు ఊపిరి అవుతుంది. విద్యాశాఖవారు సాంకేతిక శాఖవారు, గ్రంథాలయం వారు సంగీతనాటక అకాడమీ చెప్పుకోతగినంత కాకపోయినా ప్రస్తుతం మాకళ్ళ నీళ్ళను తుడవటానికి సంవత్సరానికి కొంత మా మొహాన పడేస్తున్నారు. వీరెవరు సంస్థల కార్యకలాపాలను చూచి ప్రోత్సహించడం లేదనిపిస్తుంది. మా కార్యకర్తలు వారిచ్చే ఋణమో ఫణమో ఇచ్చేవరకు వదలకుండా తిరుగుతున్నారు కాబట్టి అదైనా చేస్తున్నందు వారికి మా ధన్యవాదాలు.

ఈకార్యక్రమం జయప్రదం కావటానికి సహకరించిన శ్రీ టి. సుబ్బరామిరెడ్డి గారికి, శ్రీ మాల కొండయ్యగారికి, శ్రీ కె.వి. భాస్కరరావు గారికి శ్రీ బి. యస్. రెడ్డి గారికి తదితరులకు మా ధన్యవాదాలు. ఎందరో మహానుభావులు అందరికి వందనాలు.

హైదరాబాదు 500044 —వ. శ్రీరామరాజు

19-2-78 ప్రధాన కార్యదర్శి, వంశీ.



# సంపాదకీయం

ఎంతగానో ఎదురు చూసిన ముహూర్తం వచ్చింది; భావ కవితా బ్రహ్మ శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు వంశీ ఆర్ట్సును ఆశీర్వదించి వారిచే అభినందనలు అందుకొనే సుముహూర్తం వచ్చింది.

క్రిష్ణశాస్త్రి గారు ఎప్పుడో వ్రాసిన గేయం :

"ఆకులో నాకునై - పూవులో బూవునై
కొమ్మలో గొమ్మనై - నునులేత రెమ్మనై
ఈ అడవి దాగిపోనా"

"..............
..............
తెలిమబ్బు తెరచాటు చెలి చందమామ
జతగూడి దోబూచి సరసాలనాడి
దిగిరాను...దిగిరాను...దివినుండి భువికి"

అది ఏ "అడవి" యో; ఆ "దివి" ఎక్కడనున్నదో— తెలియదు. కాని అభావాల బంధాలనుండి ఈ భాగ్యనగర సాహితీ క్షేత్రమైన రవీంద్ర భారతి ఆవరణలోకి తీసుకొని రాబడ్డారు శ్రీ కృష్ణశాస్త్రిగారు; వంశీ యాజమాన్యం పట్టుదలతో, ఈ సుముహూర్త క్షణములకు గురుతుగా ఒక చిన్న సంచికను ప్రచురించాలనే కోరిక వంశీకి గలగడం ముదావహం.

సుమారు అరువది ఏండ్లకు పూర్వము తెలుగు భాషలో ప్రబంధస్థాయి నుండి పారిభాషిక స్థాయికి "భావకవిత్వం" రూపేణా వచ్చిన మలుపు సాహితీయుగంలో

విప్లవంగా రూపొందింది. ఆ భావ కవులలో ఖ్యాతి గడించిన వారిలో గణనీయులు కృష్ణశాస్త్రిగారు. ప్రాచీన కవిత్వంలో వుండే సంపదనూ నవ్యకవిత్వంలో వుండే సొగసునూ గ్రహించి తగు పాళ్ళలో మేళవించి కవితాహృదయమునే తమహృదయముగా నావిష్కరించిన మధురకవి. ఆంధ్ర ఆంగ్ల వంగ సాహిత్యాల నాకళింపు చేసుకొని అందుత్తమమైన విజ్ఞాన సంస్కృతినీ సంప్రదాయాలనీ ఏరుకొని తనకొక ప్రత్యేకతను, తన కవితకొక విశిష్టతను గడించుకొన్నారు. ఆంధ్రకవనంలో భావచిత్రణకు అధికావకాశం యిచ్చి మనభాషకు మహత్తరమైన సేవచేసిన వ్యక్తి-కాదు ఒక భావకవితాసంస్థ, ఈ కృష్ణశాస్త్రిగారు.

కృష్ణశాస్త్రి గారి రచనలలోని తేటతెలుగు తీయగావుంటుంది. తెలుగు నుడికారాన్ని నేర్పుతో, మెలుకువతో వుపయోగించినకవి మాటలను పాటలుగా చేసే ప్రత్యేకత యీయన కవితలలో వుట్టిపడుతూ వుంటుంది. గేయాలలో అది మరింత పాటవాన్ని సంపాదించుకుంటుంది. మానవత్వములోని దైవత్వాన్ని తనప్రేరణలచే మేల్కొపి, వెలికితీసిన మహాకవి. ఈనాడు ఆంధ్ర సాహితీ చరిత్రలో యీయన అభినవ కవిత ఒక అధ్యాయమై, యోగ్యమైన స్థానాన్ని అలంకరించింది.

దేశకాలానుగుణంగా ఆయన సాహితీ జీవన దృక్పథంలో కూడ కొన్ని మలుపులు వచ్చాయి. ఎన్నోఏళ్ల క్రితం ఏదోసందర్భంలో మిత్రులతో యిలా అన్నారుట "ఆంధ్రభాషా మహార్ణవాన్ని వడగట్టి జపతావళానికి అనువుగా ఒక నూటెనిమిది ముత్యాలని సేకరించాను. తీరాచూస్తే అందులోకూడా సంస్కృత శబ్దాల తళతళలే తప్ప తెలుగు మెరుగులేమీ కనిపించలేదు. అందుకే ఆతావళాన్ని ఒక నమస్కారం చేసి అక్కడ దేవుడిపీట మీద ఉంచేసి, యిప్పుడు మళ్ళీ వ్యావహారిక భాషా యోషను ఆలింగనం చేసుకోవాలని విరహావేదనతో అలమటిస్తున్నాను." అప్పటినుండే ఆయన "ప్రజలకవి"గా గుర్తింపుకొచ్చారు.

రసానుభూతి కలిగించే కృష్ణశాస్త్రి గారి గేయాలు మరపురానివి, మరువలేనివి. తెలుగుసినీ పరిశ్రమ యీ సాహితీవేత్తను ఆహ్వానించింది. వ్యాపారదృష్ట్యా మలచబడే చలనచిత్రకళలలో సాంస్కృతిక విలువలు దిగజారిపోకుండా రచనలకొక ఉన్నతస్థానాన్ని కల్పించిన కవులలో శ్రీ కృష్ణశాస్త్రిగారు ముఖ్యులు, వీరు రచించిన సినీగేయాలు ఒక విశేషస్థానాన్ని సంపాదించుకొన్నాయి.

ఈసంచికలో పెద్దల సందేశాలు, విజ్ఞుల, అభిప్రాయాలు ప్రముఖుల వ్యాసాలు, కవితలు ఎన్నో పొందుపరుచ బడ్డాయి. *చాలవరకు కృష్ణశాస్త్రి స్వర్ణోత్సవ సంచిక నుంచి తీసుకొనబడ్డాయి. వారికి మా కృతజ్ఞతలు.

సాహితీపథంలో ప్రాచీన మార్గమునకు భరతనాట్యము, నవ్య మార్గమునకు నాందీ వాక్యము పలికి తెలుగుదేశంలో భావకవితా ఉద్యమ నాయకుడైన యీ మహామనీషి తను 81వ పడిలో పడ్డా సారస్వత సేవ చేస్తూనే వున్నారు. శ్రీ కృష్ణశాస్త్రి గారికి మరికొన్ని దశాబ్దుల భావకవితా జీవితము ప్రసాదించమని భగవంతునికి ప్రార్థన లర్పిస్తూ......

హైదరాబాదు —గండికోట సోమయాజులు

19-2-78

*అందు వెలిబుచ్చిన అభిప్రాయములు పూర్తిగా ఆయా రచయితలవే. సంపాదకుని మార్పు వేమియూ లేవు.

---

## నతి

కవితా మోహన మురళీ
వివశ సమస్తాంధ్ర జగతి! విశ్రుత కీర్తి
ప్రవిభాస! ఎనుబదేడుల
నవకృష్ణా! కొనవెనాడు నతులివె యన్నా!

—నాయని సుబ్బారావు



# 'మహాకవి దేవులపల్లి'

—వాస్తుశిల్పి బి. ఎన్. రెడ్డి,
ఉత్సవ సంఘాధ్యక్షులు

"ఆతడు నావలె నున్మత్త భావశాలి
ఇంత చిరుగీతి ఏదవేగురించు నేని
పాడుకొనును తాండవ నృత్యమాడుకొనును" అని—

బసవరాజు అప్పారావుగారి భావగీతాలకు ఉపోద్ఘాతం వ్రాస్తూ మహాకవి దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు చెప్పిన మాటలివి.

తానుకూడా ఒక ఉన్మత్త భావకవిననే విషయాన్ని దేవులపల్లిగారు పైనఎంతో చమత్కారంగా చెప్పారు. ఏదైనా మనస్సును స్పందించే భావనకలిగితే దానిని మధురాతిమధురంగా, పదశిల్ప బంధురంగా ఒక వినూత్న సౌందర్య సృష్టిగా మలచటం, కవితా శిల్ప మెరిగిన మన శాస్త్రిగారికి తెలిసినటుల ఎందరికో తెలియదనటంలో అతిశయోక్తిలేదు.

ఫాల్కే అవార్డు గ్రహీత కీ॥ శే॥ బి. శ్రీ యన్. రెడ్డి గారి దర్శకత్వ ప్రతిభతో ముక్కోటి ఆంధ్రుల నుఱ్ఱూతలూగించిన కళా ఖండం, "మల్లీశ్వరి" మనమహాకవి దేవులపల్లికృష్ణ శాస్త్రిగారు సృష్టించిన మధురగీతికల అమృతభాండం.

యీ చిత్రమొక్కటి చాలు కృష్ణశాస్త్రిగారి ఉన్మత్త భావకవితా చాతుర్య మహిమ తెలుపు దర్పణమనడానికి-అంతేకాదు- కీ॥ శే॥ దేవరకొండ బాలగంగాధర్ తిలక్ అన్నట్లు కవితయొక్క "ఆల్కమి" తెలిసినకొద్దిమంది కవులలో అగ్రగణ్యుడు. శ్రీ కృష్ణశాస్త్రిగారు,

అర్ధశతాబ్దం క్రితం దేవులపల్లిగారు రచించిన కృష్ణపక్షం, ప్రవాసం, ఊర్వశి మొదలుకొని అప్పుడప్పుడు ఆల్ ఇండియా రేడియో వాళ్ళ కొరకు వ్రాసి ఇచ్చిన

నాటికలు ధనుర్దాసు, శర్మిష్ఠ మరియు నిన్నమొన్న రచించిన "తిరుప్పావై సీత" వరకు సాగిన రచనలు కృష్ణశాస్త్రిగారి అనుపమాన భావ పారమ్యానికి పతాకలు.

అప్పుడప్పుడు శాస్త్రిగారు తమ ఆప్తులతో చెపుతుండేవారు. తామొక గ్రంథం వ్రాస్తామని-దాని పేరు-"నేనుమూగనైన తర్వాత" అనీ

ఆయన నోటినుండి యీ మాటలెందుకు వెలువడినాయో, ఆయన మూగవాడెలాగైనాడో ఇక్కడ చర్చించవలసిన విషయం కాదు కానీ, ఆ భగవంతుడు శాస్త్రిగారి భౌతిక కంఠాన్ని యీమధ్య మనంవిని ఆనందించలేని విధంగా మూగదాన్ని చేసినా ఆయన అంతరాత్మ గొంతుకను మరింత శ్రావ్యంగా చేశాడు-

"చలం" గారు చెప్పినట్లు,

శ్రీ శ్రీ గారి బాధ లోకమ దరిబాధ-

కృష్ణశాస్త్రిగారి బాధ లోకానికి బాధ

కృష్ణశాస్త్రిగారు ప్రవాసిగా, విషాదజీవిగా విరాహతప్తుడిగా తమ కవితా హృదయాన్ని లోకేశ్వరుడి మ్రోల నివేదించి-తమకూ-తెనుగు సాహిత్యానికి ధన్యతనుచేకూర్చారు. భక్తిపారవశ్యంలో ఆయన నిజంగా ప్రవాసి తననితాను ప్రేయసిగాను, పరమాత్మను ప్రియుడుగాను భావించి వ్రాసిన ఎన్నో మృదుమధుర భక్తిరస శృంగార కవితలు. వారికవితా సామ్రాజ్యానికి హృదయంలాంటివి.

తెలుగు పాటకు ఆయన పొదిగిన మాట ముత్యాలపేట - వారిది మధురమైన భావన, అతిమధురమైన కంఠం - అత్యంతమనోహరమైన పదఫణతి. ఇన్ని మేలిమి గుణాలు ఒక్కచోట సంగమించటం ఎన్నోజన్మల సుకృతం ఏకమైతే తప్ప అసంభవం - కృష్ణశాస్త్రిగారి జీవితం ఒకరకంగా అర్ధశతాబ్దపు ఆధునిక ఆంధ్ర సాహిత్యపు చరిత్ర-సహస్రమాసజీవియైన శాస్త్రిగారికి జరుగుతున్న యీసన్మానం తెలుగు సాహిత్య సరస్వతికి జరుగుచున్న ఒక మరుపురాని మధుర సంఘటన-

మాఆహ్వానాన్ని అంగీకరించి ఇంత పెద్ద వయస్సులో కూడా ఇక్కడికి వచ్చేసిన దేవులపల్లి కృష్ణశాస్త్రిగారికి మేమెంతో కృతజ్ఞులం.

వారికిజరిగే యీ సన్మానం వారికిచేయవలసిన స్థాయిలో లేకపోయినా, ఇది చంద్రునికి ఒక నూలుపోగులాంటిదని భావించ ప్రార్థన.

యీసన్మాన కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన పెద్దలకు, పిన్నలకు, మహిళలకు, ఆహ్వానసంఘ అధ్యక్షునిగా నా అభినందనలు.

# 'ఆంధ్ర షెల్లీ'

## దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రిగారి సన్మానోత్సవ సందర్భంగా 'వంశీ' సమర్పించు 'అక్షరమాల'

—ఆచార్య తిరుమల

సన్మానం!
"వంశీ" హృదయ వేదిక మీద సన్మానం!
కవి పండిత భ్రమరాలకి
కమ్మ తేనెల బహుమానం-సన్మానం!!
మల్లికి-నవ్వుల జాబిల్లికి
పలుకు వెన్నెల పాలవెల్లికి
భావ కవితా రంగవల్లికి
దేవులపల్లికి-సన్మానం!

తమ పరిమళాన్ని మోసే
అపూర్వ భావ పవనుడని పువ్వులు
తమ గానామృతాన్ని
అక్షరాల చివుళ్ళతో చిలకరించే
కవితా వసంతుడని కోయిళ్ళు
తమ నాట్య విన్యాసాన్ని
ద్విగుణీకరించే కరుణారస మేఘుడని నెమళ్ళు
తమ కాంతి కన్యల్ని-కడుపులో దాచి కాపాడే
ప్రబంధశైలీ తరంగ సాగరుడని జాతి రత్నాలు

కృతజ్ఞతతో కై మోడ్చి
స్వాగతం పలుకుతున్న
అంగీకృత నరాకార విద్వ ద్విద్యుద్వల్లి కి-
దేవులపల్లి కి-సన్మానం !

ఎవరయ్యా ? విరహ జ్వాలల్లో
వెన్నెల విరియించింది ?

ఎవరయ్యా ? తెలుగు మాటల్ని గుండె తోటల్లో
మల్లెల్లా పూయించింది ?

ఎవరయ్యా ? నెమిలి!-ఓరగా పింఛాన్ని
ఆరవేసుకోవటం నేర్పింది ?

ఎవరయ్యా? "కృష్ణపక్షం"లో "మహతి" పలికిస్తూ
"ఋగ్వేథి"లో "ఊర్వశి" నృత్యాన్ని ప్రదర్శించింది ?

ఎవరో కాదు-పేరు ఘల్లుమనగానే గుండె ఝల్లుమనే
"ఆంధ్ర షెల్లీ"-దేవులపల్లి

ఆ ఆనంద కళావతంశికి సన్మానం !
ఓ విరులారా ! ఝురులారా !
దిక్కులారా ! చుక్కలారా !
మూర్ధాభిషిక్తులైన
ముక్కోటి దేవతలారా !
రండి !
ఈ సన్మాన వేదికా హృదయ కాసారంలో
తెలి తలపులు గుభాళించే
ఈ నీలి కలువ మీద
వెలిసిపోని దీవెనలు కురిసిపోండి!
రండి !

# Massages

I am happy to know that Vamsee Art Theatres, Hyderabad will hold a function on the 19th February, 1978, to felicitate Shri Devulaplli Krishna Sastry on his 81st birth day. I send my best wishes for the success of the function. I wish Sastry Garu many happy returns of the day.

**Sri B. D. Jatti**
Vice-President of India,
NEW DELHI.

I am happy to learn that the Vamsee Art Theatres, Hyderabad is organising a function to felicitate Sri Devalapalli Krishna Sastry, the well known Telugu Poet, on his 81st birthday. I extend my cordial greetings and good wishes for the success of the function.

**Smt. Sarada Mukerjee**
Governor of A. P.
RAJBHAVAN, HYDERABAD.

He is one of the sweetest poets which Telugu literature has produced. He is the outstanding representative of a new trend in the Telugu poetry. He has carved out for himself an important place in the hall of frame of literary writing. I join you all in saluting this great stalwart.

**Avula Sambasiva Rao**
Judge High Court of A. P.

Shri Krishna Sastry has earned a niche in the hearts of Telugu-speaking people by his popular poetry. His contribution to the development of poetry has been unique and praiseworthy in many ways. I am sure that the Souvenir being brought out on the occasion will bring out in its full spleandour the various facets of Shri Sastry's life and his contribution to our literature. I am happy to send my greetings of his birthday to Shri Sastry and wish him many more years of good health, prosperity and happiness

—**I. J. Naidu**, I. A. S.,
Chief Secretary,
GOVT. OF A. P. HYD.

Sri Devulapalli Krishna Sastry is a rare literary genius and he is not only an authority but a phenomenon in our language, and the decision of the organisers is highly commendable. On the happy occasion of the birth day Celebrations, let us hope Sri Krishna Sastry to celebrate Many More such Happy Birthday Functions and my cordial greetings will go with you and the function on the 19th will be a grand success.

—**Natasamrat A. Nageswara Rao**
Movie Artiste.

Your efforts to celebrate the 81st Birthday of Sri Devulapalli Krishna Sastry is most commendable. I wish the function every success. Sri Devulapalli Krishna Sastry's place in the Telugu literature is unique and no honour is great for him.

—**P Venkateswarlu**,
Station Director, A. I. R.

51

I have known to Sri Krishna Sastry for more than half a century. As one of the readers of his early poetry, which appeared later on as Krishnasatakam, and Urvasiprahasam and his later poems, I feel that he has made the greatest contribution to the development in Telugu poetry in this Century. It is most unfortunate that he lost his voice. His written words have been more effective, if they were also his spoken words.

—Sri. K. V. Gopalaswamy,
Producer, A. P. S. N. Akademy,

Sri Devulapalli Krishna Sastry Garu is a star of the first magnitude in the realm of Telugu Poetry.

—Sri P. Raja Ramadass
M. A. M. F. A. (USA)
President & Director.

Who exactly is Krishna Sastry? He is one of the greatest lyrical poets of our beloved country, past and present; his language-Vehicle happens to be Telugu - a minor accident. He can hold, his head aloft among the worlds' greatest poets, each of them pressing into service a different language which they love and cherish; they are welcome to love their mother-tongue; they are entitled to it,

—Gora Sastry



# ప్రముఖుల అభిప్రాయాలు

తెలుగులో నాయన ఠాగూరువంటి వాడనిపించింది. కవిత్వము చెప్పలేను గాని, ఆకృతిచేత సుమిత్రానందన పంత్ అనుకొంటిని. మనకు కీట్సు, షెల్లీ, వర్డ్సు వర్తులవంటి కవులు లేరు. వారు కృష్ణశాస్త్రిగారిగా పుట్టినారని నా అభిప్రాయము. ఎవ్వరేమన్నా భావకవిత్వమనే దానికి రూపమిచ్చి, పెంపొందించిన వాడు కృష్ణశాస్త్రి.

—కీ. శే. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ

కృష్ణశాస్త్రి శైలిలో, పోకడలో 18, 19 శతాబ్దపు ఆంగ్లకవుల ఛాయలు ముఖ్యంగా బ్లేక్, థామస్ మూర్, షెల్లీ, కీట్స్, బర్న్స్, థామస్ లవెల్ బెడ్డోస్, టెన్నిసన్‌లవి-కనిపిస్తాయి. కృష్ణశాస్త్రి కవితలో దుఃఖానికి విశ్వానికున్నట్లే పరిధులున్నాయి.

— కీ॥ శే॥ బుచ్చిబాబు

సమకాలీన రచయితలందరు వారిని మహాకవిగా గుర్తించారు. ఆధునిక ఆంధ్ర వాఙ్మయచరిత్ర గ్రంథాలన్నిటిలో వాటి ప్రశస్తి ప్రాధాన్యం వహించింది. జీవితంలో సుఖానికంటే దుఃఖమే ఎక్కువ ప్రాబల్యం కలదని మన ఋషులు తత్వవేత్తలు, మత సంస్కర్తలు గ్రహించి దానికి ప్రేమ, భగవద్భక్తి, తరుణోపాయము లని ప్రబోధించారు. శాస్త్రిగారు కూడా ఈ అభిప్రాయాలనే చాలావరకు వ్యక్తం చేశారు. ఈ విధంగా వారు ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో ఒక నూతన శకానికి పితామహులైనారు.

—ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య

ఆయన రచనల గురించి వ్రాయాలంటే ఒక గ్రంథమవుతుంది. ఆయన రచనలు నేను చదివి వున్నాను. నా కెంతో ఆదరం కుదిరింది. నాకోసం ఎన్నో క్రతువుల వంటి కావ్యాలు చేయించాడు శ్రీ దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి మహాకవి వాగర్థసూత్ర మాంగల్యము ఆయన కన్నుల ముందు ప్రతిఫలిస్తుంటుందని భావిస్తాను. ఎందుకంటే నేను కృష్ణశాస్త్రి బంధువర్గములోని వాడను కాను. అభిజనం కూడా ఒకటి కాదు. ఆయన గోదావరి మండల నాగరకుడు. నేను గుంటూరు మెట్ట భూమి వాడిని. కృష్ణశాస్త్రి జీవిత రహస్యం ఏమిటి అని యోచిస్తే-దానికి ఆధారాలు యోగ శాస్త్రములో కనిపిస్తవి. కృష్ణశాస్త్రి ప్రీతి యోగిగా నేను పరిగణిస్తాను. కృష్ణశాస్త్రి కవనమును అనుభవించేటప్పుడు ముఖ్యంగా జ్ఞాపకముంచుకోవాలె. ఎందుకంటె, ఆయన అల్లికములో నుడువులు తీపి, నడకల సోయగమూ, శోభా క్షీర నీర న్యాయంగా సంమిళితమై వుంటవి. వాటిని విడదీయటానికి కాని, వడకట్టటానికి కాని రాజహంసలే కావాలె. కృష్ణశాస్త్రి రచన బహుళంగా అవతరించింది. ఆయన వ్రాసిన రేడియో నాటికలు మరెవ్వరూ వ్రాసినట్లు లేదు. అయితే మా కృష్ణశాస్త్రి కావ్యాల రచనలో నాకు స్ఫురించింది ఒక ప్రధాన విషయం. అది శోక స్పర్శ. అసలు కావ్యావతరణమే శోకావేశములో జరిగింది. మా కృష్ణశాస్త్రికి, ఆయన కావ్య సంహితకూ మంగళం! జయ మంగళం!

—ఆచార్య రాయప్రోలు సుబ్బారావు

లోకమన్నా, మనుషులన్నా, చచ్చేటంత ఇష్టం, హృదయమైన హాస్యధోరిణి, కాస్త చురుకుమని గుచ్చుకునే అపహాస్యం-ఇవి మానసిక ఆరోగ్యానికి, ముందుచూపుతో కూడిన ఆశాభావానికి, సజీవమైన పెరుగుదలకి లక్షణాలు, కృష్ణశాస్త్రి గారిలో ఈ లక్షణాలు కుప్పతిప్పలు, చుట్టూవున్న లోకాన్ని చాలా చనువుతో, ఆప్యాయతతో చూడగలిగిన లోకజ్ఞుడాయన. లౌక్యం పూర్తిగా తెలిసి కూడా, లౌక్యుడు కాని లోకజ్ఞుడు. కవిత్వంలో భావ శిల్పాలలో పరాకాష్ఠ నందుకున్న మహాకవి ఆయన. వచనరచనలో తన లోకజ్ఞతకు మానవతకు రూపం కల్పించుకున్న మహాశిల్పి. ప్రతి మామూలు తెలుగు మాటకు అంచులుదిద్ది, రుచీ రంగూ అద్ది, సర్వాంగ సుందరమైన ఒక చట్రంలో ఈ మణులన్నీ పొదిగి, ఎన్నో వ్యాసాలు, రేడియో నాటికలు సృష్టించారాయన.

—పాలగుమ్మి పద్మరాజు.

ఆయన పదాలకు రంగు, రుచీ, వాసనా కూడా కల్పించినవారు. తొలుత ఆయన నివాసం-గంధర్వలోక మధుర సుషమా సుధాగాన మంజు వాటి అయినా నేల మీది రాలను కూడా బాగా చూచినవాడు. తానే ఒక వియోగ గీతికనన్న వాడు కనుకనే ఆయనకు నా సందేశానువాదం అంకితమిచ్చాను. ఆయనకు మదరాసులో గొప్ప సన్మానం జరిగినప్పుడు ఆయన పద్యాలతోనూ పదాలతోనూ ఓ పూలమాల కూర్చివేసి సంతోషించాను. చిరకాలం ఆయురారోగ్య భాగ్యాలతో ఆయన విలసిల్లాలని కోరుకొనే వారిలో తాను ఒకణ్ణి.

—విద్వాన్ విశ్వం

హృదయస్పందన దేవులపల్లి కృష్ణశాస్త్రి కవితలోని ప్రత్యేకత. "కురియునా కన్నీరు గుండెలో దాచుకొని వానజల్లుగ కురిసిపోవ, ఆనవాలుగ తావ మ్రోల" అన్న మల్లీశ్వరి గీతికలోయించుక మేఘసందేశ ప్రభావం తొంగి చూస్తుంది 'మల్లీశ్వరి' గీతికలన్నీ మానసోల్లాస సాహితీసుమాలు. ఇంచు, మించు వీరు వ్రాసిన గీతాలన్నీ సాహిత్యపరంగా ఎంతో విలువైనవని పదిగురు ప్రశంసించటం కద్దు. ఇది మల్లెల వేళయనీ అన్న (సుఖఃదుఃఖాలు) గీతికలో ద్వారానికి తారా మణిహారం - హారతి వెన్నెల కర్పూరం అన్న చరణంలో ఉపమాలంకార రమ్యత గోచరిస్తుంది. ఘనాఘన సుందరా (తుకారం) అని సంబోధించటం. ఆయనకే చెల్లింది. ప్రియుని సుఖనిద్రకు అట కవరచవద్దని 'సడిసేయకే గాలి' అని (రాజమకుటం) నాయిక మెల్లమెల్లగ హెచ్చరించటం ప్రణయ సౌకుమార్యానికి వెన్నెలతొడుగు మరో చోట "రానిక నీకోసం చెలీ రాదిక వసంత మాసం" (మాయనివంత) అని విరహగీతికతో విలపిస్తాడు. జీవితంలో ప్రతినిముషం మధుమాసం కావాలని (ఏకవీర) పరితపిస్తాడు.

—ఎస్. రామారావు

ఆ రోజుల్లో కలంపట్టిన ప్రతి కవీ కృష్ణశాస్త్రి ఆకర్షణకి లోనయినవాడే! ఆంధ్రదేశం అంతటా కృష్ణశాస్త్రి రేడియో ధార్మికశక్తి ప్రసరించింది. ఈ నాటి యువతరం మీద సినిమా తారల ప్రభావం ఎంత వుంటున్నదో ఆ రోజుల్లో మా లాంటి వాళ్ళమీద కృష్ణశాస్త్రి సమ్మోహనశక్తి అంతగానో మరింతగానో వుండేది. నేను కృష్ణశాస్త్రి కవితా శైలినే అనుకరించే వాణ్ణి.

—శ్రీశ్రీ

Dr. BRAOU LIBRARY
Acc. No N-11566
Class No 894.827-092 SRI

అలసిపోయి, నిస్తేజంగా, పాత అలవాట్ల చొప్పున చెట్టపట్టాలు పట్టుకుని, ప్రతి రచనలోనూ ప్రత్యక్షమయ్యే తెలుగు పలుకుబళ్ళకు జీవంపోసి విలక్షణమైన మేళ వింపులతో క్రొత్తదనాన్నీ, కమ్మదనాన్నీ, ధ్వని సంపదనూ కల్పించి కావ్యప్రౌఢిని పాటించే శిల్పంలో అనితర సాధ్యమైన ప్రతిభ చూపినవారు శ్రీ దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి. అతని సన్మాన వార్త విని ఆనందించని వారెవరుంటారు.

—అబ్బూరి రామకృష్ణారావు

కవులలో శిల్పి కృష్ణశాస్త్రి,
శిల్పులలో కవి కృష్ణశాస్త్రి.
కవులలో గాయకుడు కృష్ణశాస్త్రి,
గాయకులలో కవి కృష్ణశాస్త్రి.
మనకు ఒక్కటే తాజ్‌మహల్ వున్నది,
మనకు ఒక్కడే కృష్ణశాస్త్రి వున్నాడు.

—నార్ల వెంకటేశ్వరరావు

"ఇప్పటికైనా మించి పోలేదోయి
గొప్పకావ్యమేదైన యెంచివ్రాయి"!
అంటుంది ఆంధ్ర భువి!
వింటాడది మహాకవి!!
నూరేళ్ళు దాటినా కూడా
సారస్వత సేవచేస్తూనే వుంటాడు!
ఉదాత్త భావాలు - ఉదారాశయాలు-'
సదాకృష్ణశాస్త్రి. కవిత్వానికి దోహదాలు!
ఈ సప్తతి పూర్తి శుభవేళ
ఆసుకవీంద్రునికి - మామాయ్యకు
భక్తితో - అనురక్తితో -
అర్పిస్తున్నాం - అభివందనం!!

—వింజమూరి శివరామారావు

N-11566
Acc. No
Class No
Dr. BGAB
LIBRARY
894.827-072

పద్యమునందైనను, పాటయందైనను శ్రీకృష్ణశాస్త్రిగారు మంచినగిషీ పని కలవాటుపడినారు. ఆత్మాశ్రయమైన భావకవిత్వమునకు వారి కావ్యములు జ్వలములైన యుదాహరణములు. ఏడుపునుగూడ నొక కళగాదిద్ది, శోకమునందే యానందము నర్జించి సిద్ధి పొందిన కవితా తపస్వి శ్రీకృష్ణశాస్త్రిగారు వారిని కనుట కన్నులకు పండుగ. వారి మాటలు వినుట వీనులకు విందు. వారి యాదరము చూఱగొనుట మనోమాంద్యమునకు మందు. నీలతయు, గోపికాలతయు లేక నిజమున జీవిత నిర్మల బృందావనములు విరియించిన నవ్య శ్రీకృష్ణులు వారు.

—ఆచార్య దివాకర్ల వేంకటావధాని

కృష్ణశాస్త్రిగారి కవిత ఎంత వయ్యారంగా నడుస్తుందో అంత వయ్యారంగానూ ఆయన నడుస్తారు. ఆయన కవిత వెనక పదాల నంటుకుని ఎంత సౌరభముంటుందని! శాస్త్రిగారు-నచ్చిని వెచ్చని గుండెలను ఇట్టే తమస్వంతం చేసుకుంటారు ! నా లేత గుండె వారి కర్పితమై పోయింది. "ఆయన ఉన్మత్తశావశాలి." అందుకే కృష్ణశాస్త్రిగారు కలంచేత పట్టితేచాలు, కదంతొక్కుతూ పరిగెడుతుంది. హృదయాన్ని తట్టిలేపుతుంది.

—జనమంచి రామకృష్ణ

---

కృష్ణశాస్త్రిగారి సన్మాన సందర్భంలో

మా శుభాకాంక్షలు !

--- జీ. పుల్లారెడ్డి

# మా కృష్ణశాస్త్రి

— డా॥ దాశరథి
ఆం. ప్ర. ఆస్థాన కవి

వజ్రములు చెక్కినట్లు శబ్దములు చెక్కి
హృదయకు హారాల కాంతి వర్షింప జేసి
ఆధునిక సాహితీ గగనాంగణమున
కీర్తిభానుడై వెల్గు మా కృష్ణశాస్త్రి

నాటికాళిదాసు, నాటిబైరను, కీట్సు
వంకి లోన నిలబడెదు శక్తి
గలిగినట్టి తెలుగు కవి యెవ్వరన్న చో,
ఇంక నెవరు? అతడె కృష్ణశాస్త్రి

కుసుమ సుకుమారమైనట్టి గుండెవాడు
మధుర సంగీతమయమైన మనసువాడు
కరుణ తొణ్కాడు చల్లని కనులవాడు
యెల్లరకు స్నేహశాలి మాకృష్ణశాస్త్రి

భావకవులలోన ప్రథము డెవ్వండయా!
భావకవితకెల్ల ప్రోవ యెవరు?
మాట వీణపై పాట పల్కించెడి
ఇద్దసు కవి యెవరు? కృష్ణశాస్త్రి

గద్యపద్యము లకు హృద్యస్వరూపమై
గీతరచనకెల్ల నేతయగుచు
ఇరువదవ శతాబ్ది నేలిన అందాల
యేలదేండ్ల కవిత కృష్ణశాస్త్రి

# భావభాసురుడు

— డా॥ అంతటి నరసింహం

సుందరాకారమ్ము
సుకుమారవేషమ్ము
సుమమార్దవము భావ
మమలమ్ము హృదయమ్ము
కష్టజీవుల జూచి
కంటతడిపెట్టునట
దళిత మర్త్యుల జూచి
దయను దైవారునట
ఎంత మానవతా స
మంత భద్రుడు అతడు
ఎంత కారుణ్య భా
వాంతఃకరుణుడతడు
మతకులాతీత బ్ర
హ్మసమాజ నిష్ఠుడై
అస్పృశ్యతా నాశ
నార్థియై శాస్త్రియై
తనకవిత తనజీవి
తము సర్వలోక క
ల్యాణార్థమై నిల్పి
నట్టి దేవులపల్లి
కృష్ణశాస్త్రి యతండు.
కవిచంద్రు డాతండు

## కృష్ణకవి ప్రశస్తిః

విద్యావాచస్పతి, మహోపాధ్యాయ, కవీంద్ర,
సాహిత్యాచార్య, సాహిత్య సమ్రాట్,
సాహిత్యార్ణవ కర్ణధార, మహాకవి మార్తాండ,
వేదాన్తపారీణ
శ్రీ శివశంకరస్వామి

శ్రీ మద్దేవులపల్లీతి
వంశవార్ధి కలానిధిః
శ్రీ మద్వేఙ్కట కృష్ణాఖ్యః
కవీశానో విరాజితే
వంశేపూర్వ జాతస్య
పిఠాపురనివాసినః
సంస్కృతాంధ్ర కవీన్ద్రాశ్చ
సర్వే ధర్మపరాయణాః
యేనాంధ్ర కవి తారామే
స్వప్రయత్నేన పోషితాః
అపితః పరదేశేభ్యో
లతాః పుష్ప సమన్వితాః
యేనాన్ధ్ర కవితాకన్యా
కరద్వయ మలంకృతమ్
ఏకం శ్రీ కృష్ణపక్షేణ
ఊర్వశ్యాచ ద్వితీయకమ్
చిరాను సారిణో యస్య
నూత్నమార్గం కవీశ్వరాః
యవానః చిరమాశ్చర్య
చకితోల్లాస పూరితాః
ఆయురారోగ్య మైశ్వర్యమ్
భోగ్యం సర్వకామదమ్
భవతు శ్రీ కృష్ణ కవేః
శివానుగ్రహ కారణాత్.

## యుగకవి - కృష్ణశాస్త్రి

—యల్. మాల కొండయ్య

మాటలతో గారడీ చేస్తావు
పాటలతో మత్తెక్కిస్తావు
నీకట్టూ, బొట్టూ, జుట్టులతో
అసలుమతే పోగొట్టేస్తావు"

కృష్ణపక్షం నాటి కృష్ణశాస్త్రి
కవి అంటుంది ఆతరం

ఎన్నో పక్షాలు, మాసాలు, వత్సరాలు
గడిచి పెరిగిన మహాకవి
అంటుంది మాతరం

ఇంతకీ నీకూ మరొకరికి ఎంత అంతరం ?
అది ఒప్పుకోడానికి ఎందుకు అభ్యంతరం !

ఒకప్పుడు ఊర్వశి నీలోకం
మరి యిప్పుడో !

పతితుని మొదలు
పరమాత్ముని దాకా
పరచుకొంది నీలోకం"

తెలియని వెలుగులు దర్శించావు
తెలిసే మాటల చిత్రించావు
తెలుగుకే అందం చేకూర్చావు
యుగకవివై నువునిలిచావు"



# 'మహాకవి కృష్ణశాస్త్రి'

— కె. వి. భాస్కరరావు

భావకవిత్వం ఈనాటిదికాదు, తెలుగులో సంగీతం, సాహిత్యం పెనవేసుకుని వేదికమీద గజ్జె కట్టిన నాటినుండీ భావకవితలు వున్నయ్. భావకవితోద్వేగం ఏ నాటిదో తెలుసుకునేందుకు కోయిలమ్మకు వయస్సు లెక్కించాలి. నీలాకాశంలో తెలిమబ్బులు, పున్నమినాటి వెన్నెల, కొండగాలి సవ్వడి, సముద్రంలో విరుచుకు పడే అలలు, పిల్లనగ్రోవి, నెరజాణ హొయలు, ఏనాటివో పరిశోధించాల్సి వస్తుంది. ఆదికవి వేదనను అనుభవించాలి. కావ్యనాటికల్లో వెలసిన వసంత మూర్తుల్ని తిలకించాలి.

అచ్చతెలుగులో పండిత పామరజనరంజకంగా కలం కలలు కన్న తొలి భావకవులు, స్థూలంగా, గురజాడ, రాయప్రోలు, వేదుల, దేవులపల్లి. దేవులపల్లి సుమారు ఐదు దశాబ్దాలుగా కుంటువడని భావపటిమతో అనన్య సామాన్యమైన లలిత గంభీర పదజాలం విసిరి కవిత పండిస్తున్నారు. ఒకమారు ఆయనే అన్నట్లుగా —తెలుగునాట పద్యకవిత్వానికి విశ్వనాథ భావకవిత్వానికి దేవులపల్లి, విప్లవ కవిత్వానికి శ్రీశ్రీ, అంతే! ముగ్గురివీ మూడు దారులు. ముగ్గురూ ఘనులే! దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రిగారు 1897 నవంబరు 1వ తేదీన జన్మించారు. ఎనభై ఏళ్లు నిండినా, తెలుగు సాహితీ నందనవనంలో ఆయన నిత్యయౌవన కవి కుమారుడే. సంస్కృతంలోనూ, తెలుగు ప్రబంధ సాహిత్యంలోనూ దిట్ట ఐన తండ్రివద్ద స్కూలు రోజుల్లోనే తొలిసాహిత్యం పరిచయం, తరువాత కాకినాడ పిఠాపురం రాజా కళాశాలలో రఘుపతి వెంకటరత్నం నాయుడు ప్రిన్సిపాల్‌గా వుండే రోజుల్లో చదువుకునే భాగ్యం అబ్బడంతో కృష్ణశాస్త్రిగారి వద్ద శిష్యరికంలో

అటు ఆంధ్రాంగ్ల సాహిత్యంతో పాటు, యిటు బ్రహ్మ సమాజం ఆదర్శాలు చవి చూచి మతం, సమాజాలపై దృఢమైన అభిప్రాయాలు ఏర్పరుచుకున్నారు.

కృష్ణశాస్త్రి గారికి స్పందన రవీంద్రుడి 'గీతాంజలి' రవీంద్రుడి కళాతృష్ణ కృష్ణశాస్త్రి గారిలోనూ ఉంది. కీట్సు వేదనా, షెల్లీ స్వేచ్ఛాగళం ఆయనలోనూ వున్నాయి. ఆంగ్ల కవితతొలి భావకవితావేగం యీయనను ప్రభావితం చేసింది. వర్డ్స్‌వర్త్ ప్రకృతి వర్ణన, కాలరిడ్జ్ ఆదిభౌతిక పరిజ్ఞానం కూడా కృష్ణశాస్త్రి గారిని ప్రభావితుల్ని చేశాయి. విద్యాపతి, జయదేవుడు, కాళిదాసు, పెర్షియన్ కవులు రూమీ, సాదీ, హాఫిజ్, ఉమర్ ఖయ్యాంలు యీయనను కదిలించారు. ప్రపంచంలో ఎక్కడ ఏ శోకోద్వేగం వచ్చినా, అది కృష్ణశాస్త్రి గారిలో స్పందించింది, అందుకే ఆయన కవిత సార్వజనీనం, సర్వకాల సమ్మతమయింది. తియ్యగా పాడుకునేందుకు అనువుగా వుంటుంది. భావం చిప్పిలుతుంది. ఆత్మాశ్రయగుణం తొంగిచూస్తుంది. కలిగిన భావం ఏళ్లినాళ్లు పట్టి కులికిస్తుంది, బాక్ గార్డెన్‌లో సెలయేరు చెంత నందనవనంలో లేమావి చివుళ్లు మేసిన గండుకోయిల గళం విప్పి, పంచమస్వరం బలికించినట్టు హృదయం ఉప్పొంగుతుంది. ఎప్పటికప్పుడే క్రొత్త రుచి, క్రొత్త ఉత్సాహం, ఆవేశం !

భావకవిత్వంలో తొలికావ్యం రాయప్రోలు 'లలిత'. 1910 లో గురజాడ 'ముత్యాలసరాలు' పలికించారు. కృష్ణశాస్త్రిగారే అన్నట్లు గురుజాడ 1915 లో మరణించినా, ఆతరువాతనే ఆయన జీవించడం ఆరంభించాడు. కృష్ణశాస్త్రి గారి కలం క్రొత్త ఊపిరి మరి! కట్టమంచి, రాళ్లపల్లి కూడా భావకవిత్వం ప్రభావానికి లోనై ఖండకావ్యాలు వెలయించారు. అబ్బూరి విద్యార్థి దశనుండీ వ్రాసి ఎన్నో కృతులు ప్రచురించారు పింగళి, కాటూరిల 'సంక్రాంతి' తొలకరి' వచ్చాయి. అడివి బాపిరాజు జానపద గేయాలు వ్రాశారు. 1917-20 మధ్య కవికోకిల దువ్వూరి రామిరెడ్డి గళం విప్పి ఎన్నో కావ్యాలు వెలయించారు. వేంకట పార్వతీశ్వర కవులు, కొడాలి, విశ్వనాథ, బసవరాజు, నండూరి, శివశంకరశాస్త్రి యింకా యిలా ఎందరో భావకవితను పరిపూర్ణం చేశారు. వీరిలో నండూరి 'ఎంకిపాటలు' ఇప్పటికీ ఇంటింటా వినిపిస్తున్నాయి. మధుర వేదనా మూర్తి వేదుల 'ముక్తఝరి' కురిపించారు ఇంతలో 'కృష్ణపక్షం' విసురుగా, హొయలొలికిస్తూ వచ్చింది. పరిపుష్టమైన భావకవితలో 'కృష్ణపక్షం' కు ప్రత్యేకమైన బాణీ దొరికింది. పదకవిత

ల్లోంచి 'యిది కృష్ణశాస్త్రి శైలి' అని వినవచ్చింది. ఊర్వశి' 'ప్రవాసము', ఖండ కావ్యాలు వ్రాశారు కృష్ణశాస్త్రి. ఈమూడూ అప్పట్లో ఎందరో యువకవులు గర్వంగా నిచేతుల్లో పట్టుకు తిరిగేవారు. రేడియోలో కృష్ణశాస్త్రిగారి పాటలు గేయాలు, కవితలు ఒక్కుమ్మడిగా వినవచ్చాయి స్థానం అంతటి అగ్రనటుడు తన నాటకంలో కృష్ణశాస్త్రిగారి చేత కృతి వ్రాయించి తనగొంతుతో రికార్డు యిచ్చారు. నాయని మల్లవరపు ఇంద్రగంటి, మధునా పంతుల, పురిపండా, జాషువా, ...... యింకా ఎందరో భావకవిత్వం వ్రాశారు. కృష్ణశాస్త్రి, శ్రీశ్రీలకు జరుక్ శాస్త్రి 'పేరడీలు వచ్చాయి. ఇప్పటికీ గురజాడ, రాయప్రోలు, వేదుల, నండూరి, అబ్బూరి, బసవరాజు, దేవులపల్లి—ఆనోటా ఆనోటా గతకాలపు స్మృతులు విని పిస్తున్నాయి,

---


For Quality Printing

Contact

# CARD-BOX COMPANY

**( Offset Printers )**

*Prop :* **BHEEM REDDY**

5-8-55/A, Nampally Station Road,
HYDERABAD-500 001.

Phone: **220989**


---

కృష్ణశాస్త్రిగారి "ప్రవాసం" (సంగీతాల సంకలనం) విశ్వవేదనా భరితం. కవి ఆవేశానికి ఖండ కావ్య సంపుటి ప్రతీక అనవచ్చు. తన నిజ జీవితంలో కవి అనుభవించిన పరితాప ఘట్టాలేవో ఈ గీతికలను ప్రేరణ నిచ్చాయా అనిపిస్తుంది. కీట్సు అనుభవించి ఆలాపించిన వేదనా గీతిక కృష్ణశాస్త్రిగారి గొంతులో కొత్తదనం పూసుకు వినివస్తుంది. మనసు మూగబోతుంది. "కృష్ణపక్షం" 200 పేజీల్లో వినిపించిన రాగలహరి ప్రవాసంలో కొంత ఆవేదన కొంత ఆవేశం కలగలుపుకొని వచ్చింది కృష్ణశాస్త్రిగారి ప్రణయ కవిత్వానికి మంచి మచ్చుతునక "ఊర్వశి". రెండు డజన్ల భావ కవితలూ సౌందర్యరాశి ఊర్వశి రూపాన్ని కన్నుల పండుగగా సాక్షాత్కరింపజేసి మనసుకు రాగరంజితం చేస్తాయి. ప్రబంధ నాయకి వరూధినిని మరపిస్తాయి. కవి కలలకు ప్రతిరూపం ఊర్వశి. మీరా మధురభక్తి 'మహతి'లో పేజీ పేజీలోనూ గోచరిస్తుంది. జయదేవుడు, చైతన్య, చండీదాస్ దివ్యానుభూతి కృష్ణశాస్త్రిగారి "మహతి"లో మరోమారు స్పందిస్తుంది. సృష్టికర్త ఎవరో? — ఆ పరమోత్కృష్టమైన విశిష్టతని కృష్ణశాస్త్రిగారి మానవత్వ మతం విచిత్రంగా చిత్రించి కీర్తిస్తుంది. శ్రోత మనోఫలక మీదకూడా ఈ మానవతా మూర్తి ముద్రవేస్తుంది. విశ్వోదయ పబ్లిషర్స్ అచ్చువేసిన కృష్ణశాస్త్రిగారి "పుష్పలావికలా" "అప్పుడు పుట్టివుంటే" మొదలైన పుస్తకాలన్నీ కలకాలం జ్ఞాపకం వుండేవే. ఆయన "బహుకాల దర్శనం", ఇద్దరు సత్యవాదులు చమత్కృతికి, హాస్యచతురిమకు మచ్చుతునకలు. రేడియో వారికి వ్రాసియచ్చిన సంగీత రూపకాలు, హాస్యనాటికలు కృష్ణశాస్త్రిగారి రచనా పటిమను పట్టిచూపేవే "చౌరాస్తా, రిక్షావాలా, బూట్‌పాలిష్," వగైరా సామాన్యుడి పాట్లు వర్ణిస్తాయి.

1948లో "భారతి"లో, 25 సంవత్సరాల తెలుగు కవిత్వం గూర్చి కృష్ణశాస్త్రి గారు వ్రాసిన వ్యాసం ప్రచురించారు. అందులో భావకవి వ్యక్తిత్వాన్ని, సారస్వతలో భావకవిత్వానికి ఉన్న విశిష్టతని ఆయన వ్యక్తం చేశారు. కృష్ణశాస్త్రిగారి మరోమంచి వ్యాసం వేంకట పార్వతీశ్వర కవుల "ఏకాంతసేవ"కు వ్రాసిన ఉపోద్ఘాతం.

ఇంతలో నాటకాల్లో పద్యాలను మింగేసి సినిమా పాటలు వచ్చాయి. ఈ రెండు రంగాలా దేవులపల్లి తమ ప్రతిభా రసజ్ఞతలతో ఎన్నో గేయాలు, కృతులూ వినిపించారు. "మల్లీశ్వరి"లో పాటలు అంటే యిప్పటికీ అందరూ చెవికోసుకుం

టున్నారు. బి. యన్. రెడ్డిగారి వంటి ఉత్తమ కోవకు చెందిన దర్శకులవలెనే, కృష్ణశాస్త్రిగారి పేరూ ఒక విశిష్టత జోడించుకుని సినీరంగంలో వినవచ్చింది. దశాబ్దాల తరబడి అదే కొత్తదనంతో, గేయాలు వ్రాస్తున్నారు సాధారణంగా సినీరంగంలో జరిగే విధంగా సంగీత దర్శకుడి బాణీకి తగ్గట్టు పదాలు వేసి గేయాన్ని కూర్చరు కృష్ణశాస్త్రి. సన్నివేశానికి తగ్గట్లు భావావేశంతో తనదైన ప్రత్యేక బాణీలో గేయాన్ని సృష్టిస్తారు. తతిమ్మా సాహిత్య ప్రపంచంలో ఆయనకు గల విశిష్టత రంగంలోనూ ఆయన సాధించారు. నేటికీ రేడియోలో ఆయన పాటవినవస్తే అది అపూర్వ అనుభవంగా భావించి శ్రోతలు పులకితులౌతారు.

తెలుగు కవిత్వంలో దేవులపల్లి వేంకట కృష్ణ శాస్త్రిగారి వ్యక్తిత్వం అజరామరంగా నిలిచి వుంటుంది. ఐదు దశాబ్దాలుగా యువతరం ఆయనవెంట నడిచింది. ఎప్పటికప్పుడు కొత్త యువత ఆయన కవితలు కమ్మగా పాడుకొని పులకితమౌతూంది. ఆయన గొంతు దురదృష్టవశాత్తూ మూగవోయినా ఆయన కవి హృదయం నిత్య చైతన్య భరితం, అవిరళస్ఫూర్తి దాయకం.



# కన్నీటి వేదాంతి- కృష్ణశాస్త్రి

—డాక్టర్ అరిపిరాల విశ్వం

గొంతుమూగిదే కాని-కొంచెము పాడగలదు
ఇపుడు మిగిలినది ఒక్కంతస్మృతి
బ్రతుకుకొంపలో బూజుమూలల దివాంధరుతి.
ఒకనాడు చిరుగాలికే తలుపు తీసిన మనస్సు
ఇపుడు ఏనవాతిథికోసమూ వేచి చూడదు
నాడు కన్నులలో అనంతాంబరంపు
నీలినీడలు నిల్పుకొన్న జాడ—
మరినేడు—
కనులలో మిగులుకొన్న రూపులేని మౌనగీతులవెంట
పరుగులిడి - విసివివేసారి-
వెఱ్ఱి అన్వేషణమ్మదియని-
తెలుసుకొన్న దైన్య భావంబరము లివి.
పాటకై -గుండెలోగిలిలోకి తొంగిచూచిన మాటకై
బాటలు వేసుకొన్న-నిరీక్షణలు
ఒక్క దేవునితో తప్ప-ఇపుడు మాట్లాడవు.
తనదొక ప్రవాసయాత్ర-
ఇపుడు తెలిసింది-బ్రతుకు చివర
ఇదొక ప్రయాసయాత్ర
అందుకే గొంతు మూగిది

మనస్సు మరీమరీ అయింది వెఱ్ఱిబాగులది.
ఒంటిగా-మరీకుంటిగా-
నడువలేనంది మనస్సు-
కూర్చునే పాటలు కూర్చుతానంది
మనసు మూగిదేకాని మాటున్నది దానికి.
కొత్తగాలికి ఊపిరిపోసిన గొంతులో
గుడుసుళ్ళుపోయిన కవితలు-
కొత్తఉదయానికి రంగులువేసిన మాటలు
నిశ్శబ్ద తీరాలనుంచీ-శతాబ్దాల అంచులవరకూ
మీరుకట్టిన శిల్పంపు సౌందర్యసౌధాలు
ఊసుపోక-ఊరికే విప్పిన వేణుగీతి మీమనసు
అందుకే ఆగీతిలో-అనంతకాలందాక
తెలుగు తీయందనపు జీవుని వేదన చిరంతనమైంది
కోయిలై మీగొంతు-ఊయెలై మీమనసు
కొత్తపాటల-వెలుగు వల్లరినల్లుకొన్నది
మీజీవితం-పూర్తికాని కొత్తపాట
ఎంత చూసినా-ఎంతరాసినా
ఎంతదూరం-ఎంతమందినో తోడుతెచ్చుకొన్నా-
ఇప్పుడు వాళ్ళెక్కడా కనపడరు-వెనక్కితిరిగిచూస్తే
మనస్సు మరీమరీ బిక్కుమంటోంది
ఒంటరితనం ఒకటే వస్తానంటోంది తోడు
మాటలెప్పుడూ మీకంటె ఒక అడుగుముందే
నేడు మరీ వృద్ధాప్యంలో-
అందకుండా పరుగెత్తుతున్నాయి
'రా, రా' అంటూ
కవితలో సఖులైన మాటలూ
ఇపుడు వదలిపోతున్నాయి
ఆనాడు అందరూ ఉండి వెఱ్ఱిఅన్వేషణం
అన్నీఉండి ప్రవాస దుఃఖబాష్పాలు

"ఏడ్వనిండు, ఏడ్వనిండు, ఎలుంగెత్తి
ఏడ్వనిండు నన్నెవ్వరాపబోకుండీనాడు!
అన్నారు మీరు-ఎప్పుడో కవిమాటలు
మంత్రాలవుతాయని-వరాలౌతాయని
చివరికి శాపాలౌతాయని తెలియనివాడు.
ఈనాడు - కవి కలలుగా విరిగి
　　　కష్టాలుగా జరిగి
　　　కన్నీళ్ళుగా పెరిగి
నిజాలుగా నిలిచినప్పుడు-
మనస్సు అంటోంది చివుక్కుమని
అంతరాత్మలోతుల వరకు-
అందని తీరాలవరకు-
ఆఖరిశ్వాస ఉన్నంత వరకు
మీ బ్రతుకొక-విషాదస్వప్నయాత్ర!
చెప్పలేని విరహ భావసీమావధి.
వేదనే తప్ప-విసుగు లేని
వెల్లి అన్వేషణమ్ము
నేడు దేవుని కొరకు-
కలలా వెళ్ళిపోయిన-
నా అన్న శశాంకకు మీరు 'బాబయ్యగారు'
మరి నాకున్నూ-
ఉన్నవారు-
మీరే బాబయ్యగారు!


ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
సూర్య చంద్రులు
నిర్మాత కె. రాఘవ
కథ-దర్శకత్వం గుహనాథన్
సంగీతం రమేష్‌నాయుడు
శ్రీ తారకరామ



# శబ్ద శిల్పి
# శ్రీ దేవులపల్లి

—ఆచార్య తిరుమల

"దేవుఃపల్లివారి ఒళ్లు గిల్లితే కవిత్వం పలుకుతుం" దంటారు నిజమేమరి. ఆయన మూర్తీభూత కవితాకళ. కాకపోతే, దిక్కుల్ని తన దివ్య కవితాగానంతో నింపి, ప్రకృతిని పలికించి, తాను పులకించి, ఆధునిక భావ కవితాశాఖని అలంకరించి, కోయిలలా అభ్యుదయ వసంత పరిమళాల్ని అందించటం అందరికి సాధ్యంకాదు.

శ్రీ కృష్ణశాస్త్రిగారి స్వగ్రామం పిఠాపురం. 1897లో జననం. కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసం, ఋగ్వేది, మహతి' (గేయసంపుటి) 'సుప్రియ' (సాహిత్య వ్యాసాలు), రేడియోగేయ నృత్యనాటికలు. ఇంకా ఎన్నెన్నో వీరు చేసిన రచనలు. వీటిలో ఎక్కువ కరుణరసాత్మకాలు.

ఆంగ్ల సాహిత్య ప్రభావంతో అవతరించిన 'భావకవిత' ప్రకృతి, ప్రేమ, విరహం, దుఃఖం, మరణం, స్మరణం, ఆధ్యాత్మికత, ఆత్మాశ్రయత్వం అన్నవి ముఖ్య లక్షణాలు. ఇవన్నీ నిండుగా వున్న పండువెన్నెల కెరటం శ్రీ కృష్ణశాస్త్రి.

బాపూజీ భారత రాజకీయరంగంలో అడుగుపెట్టిన కాలంలో - ధీమాన్యుని మొదలు సామాన్యుని వరకు స్వేచ్ఛా పిపాసతో సమర సన్నద్ధులయ్యారు. ఇంక సర్వతంత్ర స్వతంత్రులు, ఆజన్మ నిరంకుశులైన కవుల మాట వేరే చెప్పవల్సిందిలేదు. వీరరసం ప్రభంజనంలా వీచింది. అప్పుడు—

> "క్రౌర్య కౌటిల్య కల్పిత కఠిన దాస్య
> శృంఖలములు తమంతనే చెదిరిపోవ"—

స్వేచ్ఛాగానం ఆలపించి, స్వేచ్ఛ తన ఊపిరిగా, కవిత తన జీవంగా నిజస్వరూపం చూపించిన కవితా వల్లి శ్రీ దేవులపల్లి. విహంగాలు విద్యుల్లతలు. ఝరులు.

కవిత ప్రకృతి జన్య ; స్వభావసిద్ధం. మానవుల్లో సుఖదుఃఖ సంఘాతం వల్ల కలిగే హృదయవేదన, హృదయంలో దాగలేక సరస సల్లాపంగానో, కల్లోల విలాపంగానో పొంగిపొరలుతుంది శాస్త్రిగారి కవితలో పరివేదనే మనకి కన్పిస్తుంది. అదొక మాలికా రచన. అయినా అది సంప్రదాయబద్ధం, ఉదాత్త భావప్రసిద్ధం. ప్రకృతి ప్రియత్వం, విరహ దుఃఖాల్లో ఆనందానుభూతి వీరి ప్రత్యేకత.

ప్రకృతి సౌందర్యారాధకులైన కృష్ణశాస్త్రిగారు—
"ఆకులో ఆకుగా, పూవులో పూవుగా, కొమ్మలో కొమ్మగా, నును లేత రెమ్మగా" ప్రకృతిలో లీనమై, ప్రకృతినే ఆత్మబంధువుగా ఎంచి తన కష్టసుఖాల్ని చెప్పుకొంటారు. ఈ పారవశ్యం చూడండి :—

పగడాల చిగురాకు తెరచాటు తేటినై
పరువంపు విరిచేడి చిన్నారి సిగ్గునై ......
అలరుపగడందిఁ జెక్కిలి గింతవెట్టి
విరిచేడి పులకింప సరసను బాడి
మరియొక్క వనతోడ మంతనంబాడి
వేఱొక్క సుమకాంత వ్రీడఁ బోగొట్టి
క్రొందేనె సోనలఁ గ్రోలి సోలుటకుఁ
బూవు పూవునకు బోవుచునుందు"—కృష్ణపక్షం...

ఇందులో ప్రకృతే ప్రణయాకృతి. విరిచేడె', ప్రణయ సామ్రాజ్య రాజ్ఞి. కవి, పూవు పూవుకిపోయే అళి' కుమారుడు.

ఒకొక్కసారి ఈయన ప్రకృతిని తనకి అభిన్నంగా కూడ తీసుకుంటారు. దీన్ని ఇంగ్లీషులో "Subjective View" అంటారు. ఈయన "అలరునయ్యేద— చిగురాకు నయ్యేద" అంటూ ప్రణయోత్కంఠతో "తరువెక్క అలనీలగిరి నెక్క" ప్రకృతిలో కలిసిపోవటం చూస్తే విచిత్రంగా వుంటుంది. అంతేనా - సెలయేటి ఆటలో, కోయిలమ్మ పాటలో, తొలకరి వానలో, తుమ్మెద రొదలో, పూలపరిమళంలో, పున్నమివెన్నెల్లో, ముద్దరాలి ప్రణయంలో, ప్రకృతి సౌందర్యంలో శ్రీ కృష్ణశాస్త్రిగారి కవిత అంతర్వాహిని. ఆయనొక నిశ్శబ్ద శబ్దశిల్పి.

ప్రణయానికి విరహం ప్రాణం. విరహానికి దుఃఖం లక్షణం. విరహానుభూతిలో ఆనందించటం, విరహోపశాంతికి దుఃఖించటం భావకవి లక్షణం. శ్రీ కృష్ణశాస్త్రి గారి ఊర్వశి అంతా ప్రేమ కవిత్వం. ఈ 'ఊర్వశి ఆయన భావనా ప్రేయసి— కాబట్టి ఆత్మాశ్రయం. రవీంద్రనాథ ఠాగూరు ప్రభావం ఈ కావ్యం మీద చాల వుంది. శ్రీ శాస్త్రి ఇందులో తనని గంధర్వునిగా చిత్రించుకొన్నా - తన ఊర్వశిని "శ్రీ జగతీపతి కోటీర దివ్యరత్న రాజనాల వజ్రాల తురాయి నీవు "అని ఆకాశాని కెత్తి, తనని మాత్రం "ఏను పాతాళలోకంపు టిరుకు సందులందు దిగంరాత్రిక వెలుచు గాఢాంధరేఖను" అని కించపరుచుకొన్నారు. మఘ మస్త మకుట మాణిక్య రాజ్ఞి' అయిన ఆమెను గూర్చి తాను కన్న కలలు కల్లలని తెలియగానే దుఃఖింపక ఎవ్వరూ తనమీద సానుభూతి చూప నక్కరలేదని చెప్తూ—

"ఎవ్వరని యెతురో నన్ను ? ఏ ననంత
శోకభీకర తిమిర లోకైక పతిని"
"నాకు నిశ్వాస తాళ వృంతాలు గలవు
నాకు కన్నీటి సరుల దొంతరలు గలవు
నాకమూల్య మపూర్వ మానంద మొసగు
నిరుపమాని శాంత దుఃఖంపు నిధులు గలవు"

అంటూ సగర్వంగా చెప్పుకున్నారు, పైగా "ఏకాంత యవనికాభ్యంతరమున వెక్కి వెక్కి రోదెంతు" నంటారు. దుఃఖం ఆయనకి ఆనందం.

కన్నీటి కెరటాల వెన్నెలేల ?
నిట్టూర్పు గాడ్పులో నెత్తావియేల ?
ప్రళయకాల మహోగ్ర భయద జీమూతోరు
గళఘోర గంభీర ఫెళఫెళార్భటులలో మెరుపేల ?"

సశాస్త్రీయమైన ఈ ప్రశ్నలకి సమాధాన పడటం అంత సులభంకాదు.

భౌతిక సుఖదుఃఖా లెక్కువైతే ఆధ్యాత్మిక చింతన కల్గటం, భక్తి మార్గాన్ని తొక్కటం, సర్వసామాన్య విషయం. మరి శ్రీ కృష్ణశాస్త్రిగారు కూడ అంతే—

"తారకారత్న భాసుర తారహార
సుపవిత్రా మాలికాజాల శోభితుడవు

రాజ రాజేశ్వరుడ వీవు - ప్రభుడ వీవు
హృదయపతి వీవు - భవదీయ పద సరోజ
మృదు రజోలేశ దివ్య సంపదను వలచి
వీధి వీధుల వాడల విపినములను
భిక్షుకుని బోలె తిరుగాడు పేదనోయి"

అంటూ భగవంతుని పాదపద్మ రజోలేశం కోసం తపించారు.

కురియుమురా కన్నీటిని, మరిమరి విలపింపుమురా!

పరము గూర్చి పరమేశుడె తెలుపునురా పాపీ! "అంటూ తనకి తానే నిందించుకున్నారు. పరమేశ్వర పాద సంస్కారం మాలిన్య ప్రక్షాళనం చేస్తుందని నమ్మి—

కలుష దుర్దాంత పంతత సంకలిత కుహర
ముల జనించు మదీయాశ్రు మలినధార
స్వామి! భవదీయ పాద దేశమునఁ బాటి
పరమ పావన జాహ్నవీ ప్రతిభగాంచు"

అంటూ పశ్చాత్తాపంతో దుఃఖాశ్రువుల్ని కూడ భగవంతుడికి అర్పించారు. శ్రీ శాస్త్రి గారు ఇటువంటి పద్యాల్లో కొంత ప్రబంధకవితా గంధం కూడా గుభాళించటాన్ని గమనించాలి.

ఆత్మాశ్రయత్వం అనేది శ్రీ శాస్త్రి గారి రచనలో మరొక ముఖ్య లక్షణం. భార్యా వియోగ సందర్భంగా ఆయన గుండె నుండి

"నా విరులతోట, పెంచుకొన్నాడ నొక్క
పవడపు గులాబి మొక్క, నా ప్రణయజీవ
నమ్ము వర్షమ్ముగా నయనమ్ము గురిసి...
జల్లదిగియే నొక్క క్రూరార్క కిరణమ్ము

ఉర్వి వ్రాలి నాగులాబి సోలి తూలి నన్నువీడె" నంటూ కవిత వెల్లుబికింది. కృష్ణపక్ష మంతే యిదేమరి.

ఆంగ్ల సాహిత్య ప్రభావంతో శ్రీ దేవులపల్లి వారు "ఆంధ్ర షెల్లీ అయ్యారు "Blue Eyes" అనే ఇంగ్లీషు ప్రయోగానికి "ఆమె కన్నులలో అనంతాంబరపు నీలి

నీడలు గలవు" అన్నారు అంతేకాకుండా "నీలాభ్ర సరసిలో నిండు జాబిల్లి", "కూరార్క కిరణం" వంటి సంప్రదాయ ప్రయోగాల్ని, సౌఖ్యజ్వాల, కనుచూపు చీకటులు, కన్నుల కౌగిలి - వంటి అత్యాధునిక ప్రయోగాన్ని కూడ చేశారు. గేయాన్నిగాని, గీతాన్నిగాని నడిపించటంలో ఈయనకి ఈయనేసాటి అక్కడ ఆయనో పుష్పకిరీటి!

ఎవరు ఏం చెప్పుకుంటేనేం? తన తనువులో అణువణువున కవిత్వాన్ని నింపుకున్న ధన్యజీవి శ్రీ కృష్ణశాస్త్రి ఉత్తమ కవిగా రసజ్ఞ హృదయాల్లో పీఠంచేసి—అర్వాచీన కవులకి మార్గదర్శకులైన మహర్షి శ్రీ దేవులపల్లి. ఆయన మోజులోపడి ఆయన వేషాన్ని కూడా అనుకరించిన వాళ్లు చాలామంది ఉన్నారు.

శ్రీ కృష్ణశాస్త్రిగారి మీద కురిసిన విమర్శలు చూసి డా॥ కట్టమంచి రామలింగారెడ్డి గారు "ఆయనను అంతగా విమర్శిస్తున్నారంటే ఏదో ఒక ప్రత్యేకత ఆయనలో ఉండితీరాలి" అన్నారు. యదార్థం. ఎందుకంటే ఇప్పుడిక్కడ భావి కవిత్వం పొందిన కీర్తిప్రతిష్ఠలకి ముఖ్య కారకులు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారే అని చెప్పకతప్పదు. అధునిక సాహిత్యయుగంలో వీరిస్థానం. కృష్ణరాయల ఆస్థానంలో పెద్దన స్థానం లాంటిది. ఆయన రచనలో ప్రతిపదం కవితామయం; రసాత్మకం—రసోద్దీపితం. అయితే చివరగా ఒక్కమాట—

శ్రీ శాస్త్రిగారి కవిత్వం సున్నితమైన మనస్సుతో సహృదయుడైనవాడు ఆనందించదగింది మాత్రమే. పోనీలెండి-అందరికీ అన్నీ ఎలాగూ అర్థంకావు. అసలు—మృదువైన దిరిశెన పువ్వుమీద-తుమ్మెద వాలాలేగాని, భయంకరమైన గ్రద్దవాలితే అది నలిగిపోదా? కవితా సుమం కూడ అలాగే!

"పదం సహేత భ్రమరస్య పేలవం
శిరీష పుష్పం నపునః పతత్రిణః"—కాళిదాసు.



# టానిక్ లాంటి మనిషి

**— నండూరి విఠల్**

ఇరవై మూడు సంవత్సరాల క్రితం, 1955లో, సరస్వతీ నిలయమైన ఆకాశవాణిలో చోటు దొరికిందినాకు. ఈ సుదీర్ఘ కాలంలో ఆకాశవాణి నాకు కేవలం ఉద్యోగ కేంద్రంగాక జీవితంలో భాగమై పోయింది. ఈ కాలంలో, కళాసాహితీ ప్రపంచంలో మేరు పర్వతాలనదగిన పెద్దలెందరితోనూ కలిసి పనిచేసే భాగ్యం నాకు కలిగినది. శ్రీయుతులు స్థానం, గోపీచంద్, బుచ్చిబాబు, రజని, శ్రీవాత్సవ, నాయని, ముని మాణిక్యం, పింగళి, న్యాయపతి రాఘవరావు, బాలమురళీకృష్ణ, దాశరధి, ఇంకా, దేవులపల్లి - వీరందరితో ఏళ్ళతరబడి ఒకే ప్రాంగణంలో పనిచేయటం, వారి పరిచయ ప్రభావంతో జీవితాన్ని మలుచుకుంటానికి ప్రయత్నించటం మనస్ఫూర్తిగా నాకు లభించిన మహనీయమైన అవకాశంగా స్మరించుకుంటూ వుంటాను.

1963లో నేను హైదరాబాదుకు ట్రాన్స్ఫరై వచ్చాను. అపుడు రేడియోలో పనిచేస్తున్న అష్టదిగ్గజాలు, దేవులపల్లి వారొకరు. పనిఉన్నా, లేకపోయినా, ఆయన గదికిపోవటం, ఆయన చెప్పే మాటలు వినటం, ఆ విన్నకధలు కాస్తంత మసాలాలు జోడించి పది మందికీ మళ్ళీ చెప్పటం-ఓ వ్యాసంగమయింది, కొన్నాళ్ళపాటు, కవిత్వంలో మహనీయులెందరో ఉన్నారు. కానీ, మనుష్యుల్లో రెండురకాలవాళ్లు ఉంటారనిపిస్తుంది. అందులో ఒక రకం మనుష్యుల్తో మాట్లాడితే చాలు, మనస్సుకు ఉల్లాసం కలుగుతుంది. మాట్లాడుతున్నంతసేపు "ఈ మనిషి-నా మనిషి" అనిపిస్తుంది. టానిక్ లాంటి ఈ లక్షణాన్ని ఏమనాలో మరి? ప్రసన్నతా? ఆత్మీయతా? అనుకున్నవన్నీ మాటల్లో చెప్పలేం మరి. దేవులపల్లి వారు ఏమిటి? అనే ప్రశ్నకు సమాధానం వెతుక్కోవాలంటే 15 ఏళ్ళక్రితం ఆయన రేడియోలో



# కవి కృష్ణశాస్త్రిలా ఉండాలి !

—బోయి భీమన్న

నేను నా జీవితంలో మొట్ట మొదటిసారిగా చూచిన మొట్ట మొదటికవి కృష్ణశాస్త్రి. అది 1931లో నేను కాకినాడ వెళ్ళి పిఠాపురం రాజా వారి కాలేజీలో చేరినప్పుడు

అంతకుముందు ఎవరెవరో రచయితలను చూశాను. ఆతరువాతా ఎందరెందరో రచయితలను చూస్తున్నాను. కాని-నాటికీ, నేటికీ కవి అన్నప్పుడు నా మనోజవనికపై మెరిసే రూపం ఒక్క కృష్ణశాస్త్రిదే.

కవి అన్నవాడు సౌమ్యుడూ, ప్రసన్నుడూ అయివుండాలి అపారమైన ఆశ్వసనాన్నీ, విశ్వాసాన్నీ అందజేసి, ఆనందానికి ఆదర్శంగా నిలవాలి. తాను వ్రాసే ప్రతిమాటకు తాను లక్ష్య ప్రాయుడు కావాలి. అంటే-కృష్ణశాస్త్రిలా వుండాలి

రూప, గుణ, శీల ప్రవర్తన అన్నిటా కవి కృష్ణశాస్త్రిలా వుండాలి. వేదాంతి (శ్రీ) కృష్ణుడిలా ఉండాలి.

---

చేసిన ప్రసంగంలో రెండు ముక్కలు గుర్తుకొస్తాయి. "మంచిపుస్తకాలివ్వండి. చంద్రమండలానికిపోయి ఒకణ్ణే ఎల్లకాలం బతగ్గల్ను అన్నాట్ట ఒకమహానుభావుడు. మరి నేనలా బతకలేను- నాకు మనుషులుండాలి-కుంటో, గ్రుడ్డో-ముసలో ముతకో- మనిషికి మనిషి తోడు".

సుమారుగా ఆనాటి రేడియో ప్రసంగంలో దేవులపల్లి వారన్న మాటలివి — దేవులపల్లి వారేమిటి? అనే ప్రశ్నకు ఆయన మాటల్లోనే నాకు సమాధానం దొరికింది.



# తలపండిన ఉదయ రవి

— డా॥ సి నారాయణరెడ్డి

కనిపించే గాంధర్వముందా ?
వినిపించే సౌరభ్యముందా ?
ఉంటే - అది
కృష్ణశాస్త్రి కవిత.

అవి మాటలుకావు
మంత్ర పుష్పాలు
అవి పాటలుకావు
ప్రమోదబాష్పాలు

ఏమి అర్థికుడని
ఎంత రాచికుడని !
అతని చేతిలో అక్షరాలు
తీర్చిదిద్దిన చెక్కడాలు.

నూరు పాళ్ల కవి
తలపండిన ఉదయరవి



# మా కృష్ణశాస్త్రి గారు

—పాలగుమ్మి విశ్వనాథం

కడచిన నాలుగు దశాబ్దాలుగా, నా ఊహాలతో పెనవేసుకుని, పెరుగుతూ పెరుగుతూ నామనస్సంతా నిండిపోయిన ఆమూర్తిని గురించి తీరా వ్రాద్దామని కూర్చునేసరికి, నాకలం కదలకుండా మొండికేసికూర్చుంది. ఆలోచనలన్నీ, కిక్కిరిసి తోసుకుంటూ ఒకదానికంటె ఒకటి ముందరికివస్తూ, 'నేను నేను' అంటూ నుంచుంటున్నాయి. ఒక మహాకవి, గొప్పవ్యక్తి అయిన కృష్ణశాస్త్రి గారిని నామాటల్లో ఇమడ్చడం, అంత తేలికైన పనిలా కన్పించటం లేదు.

ఎందుకంటే 'మాటలు' కృష్ణశాస్త్రి గారికి లొంగినంత, ఆయనకు లోకువయినంత మరొకరికి కాలేదని అనిపిస్తుంది నాకు. నేను 'అతిబద్ధకస్తుణ్ణి' అని ఆయనే చెప్పుకుంటున్నారు. స్నేహితులు ఆయన బద్ధకాన్ని గురించి చెపుతూ, ఆయన్ని అడవిలో పడేస్తే, పెద్దపులుల్లు కూడా మచ్చికఅయిపోయి ఆయనకు అవనీ ఈపనీ, చేసిపెడతాయని అంటారు. ఇంక సాహిత్య సామ్రాజ్యంలో 'మాటలు' స్వాగతం పలుకుతూ సాగిలపడుతుంటాయి. ఆయన మనస్సులో ఏదైనా భావం మెసిందంటేచాలు, మేము మేము అంటూ మాటలు' ముందుకువచ్చి, పరిచారికల లాగ, చాకిరీచేయడానికి సిద్ధంగా ఉన్నట్టూ, చేతులుకట్టుకు వినయంగా నిలబడతాయి. అయస్కాంతానికి, ఇనపరేణువులు వచ్చితగులుకున్నట్టూ, ఆయనలో మెరిసిన భావానికి మాటలువచ్చి, అక్కడ డక్కడ వాటివాటి స్థానాలకి వచ్చి కూర్చుని, ఆ భావానికి చిత్రం కట్టేస్తాయి. ఒక్కొక్కమాట ఒక్కొక్క కిటికి తెరిచేస్తుంది. సౌందర్య సీమలను మనకంటి ముందు పరిచేస్తుంది.

కొందరి రచనల్లో మాటలు, నడుములు విరిగినట్టు కుంటిగా కనిపిస్తాయి. కొన్నిటికి కన్ను ముక్కు వంకరలుంటాయి. కొందరిమాటలు మూగవైపోయినట్టు, కేవలం సౌజ్ఞలతోటి పలకరిస్తాయి. కొందరిమాటలు, వాటి వయస్సు అయిపోయినట్టు నిస్సత్తువగా ఉస్సూరోమంటూ ఉంటాయి. కాని కృష్ణశాస్త్రి గారు. ఆ మాటల్నే దుమ్ము, బూజు దులిపి ఉపయోగిస్తారు. అందుకే ఆయన రచనల్లోని మాటలు, కడిగిన ముత్యాలలా, మంచులో తడిసిన మల్లెలలా, తళతళ మెరుస్తూ వాటి అర్థాలను విరజిమ్ముతూ కన్పిస్తాయి.

ఆయనదగ్గర పాట రూపుదిద్దుకునే తీరే ఒక చిత్రమైన విషయం. పాట వ్రాయటానికి ఉపక్రమించే ముందు గది పరిశుభ్రంగా ఉండేది. అందమైన తివాసీ ఒక ప్రక్కగా పరచి ఉండేది. అగరు ధూపాలు మందమందంగా పైకి లేస్తుండేవి. ఇంటి లోపలి చప్పుళ్ళు వినిపించడానికి వీల్లేదు, ఇష్టంలేని ముఖాలు లోపలికి తొంగి చూడడానికి వీల్లేదు. తివాసీమీద వీణతో నేను సిద్ధం. శాస్త్రిగారు అటూ ఇటూ పచార్లు చేస్తుండేవారు. వీణమీద నుంచి నేను వేళ్ళు తీయడానికి వీల్లేదు. వీణ అలాగే సన్నసన్నగా మ్రోగుతూనే ఉండాలి. పాట రచన అవుతున్నంతసేపు ఆయన స్థిమితంగా కూర్చునేది చాలా తక్కువ. నేనెప్పుడైనా వీణవాయించడం ఆపితే, అటూఅటూ తిరుగుతున్న వాడల్లా ఏదో ఆలోచనస్తంభించి పోయినట్టు, ఆగి నిలబడి పోయి వాయించడం నిలపవద్దనేవారు "నువ్వు వాయిస్తూంటే నాకు లోపల కదులుతుంది" అనేవారు. కొంతసేపటికి ఆయన కళ్ళు జిగేలుమంటూ మెరిసేవి. ఆయన కంఠంలో పొడిపొడిగా నాలుగు మాటలు ఉట్టిపడేవి. "నారాయణ! నారాయణ! అల్లా! అల్లా!" అంటూ. అదేదో గొప్ప సాహిత్యంలాగ కళ్ళు మెరుస్తూ "ఏదీ నువ్వు అను" అనేవారు. నాకంఠంలో రకరకాలుగా ఆమాటల్ని సంగీతపుదారుల నడిపిస్తూంటే చటుక్కుని ఒక బాణీలోకి వెళ్ళి కూర్చునేవి. ఆబాణీ తమకోసమే ఎప్పటినుంచో వేచి ఉన్నట్టు. తర్వాత పల్లవిలో మిగతా నాలుగుమాటలు వచ్చేవి. "మా పాలిటితండ్రీ నీపిల్లలమేమెల్లా" అంటూ

నారాయణ! నారాయణ! అల్లా! అల్లా!
మాపాలిటి తండ్రీ నీపిల్లలమేమెల్లా!

తెలుగు మాట్లాడటం వచ్చిన ఏపిల్లవాణ్ణయినాసరే పిలిచి అడగండి, ఆమాటలకి అర్థం ఏమిటి అంటే చెప్పేస్తాడు. ఇందులో అర్థంకాని పదం లేదు. అందులో లేని

భావం లేదు. మొత్తం అంతా ఎనిమిది మాటలతో ఉన్న ఈ పల్లవి ఎన్నిగుండెల్ని తట్టిందో, ఎన్నిగాత్రాలలో పండిందో ఎన్నిభాషల్లోకి తర్జుమా అయిందో తెలిస్తే చిత్రంగా కన్పిస్తుంది. పాటకి ప్రధానలక్షణం. ఇది పాటల్లో క్లిష్టమైన భావం అక్కరలేదు అన్వయంకోసం పెనుగులాట అక్కర్లేదు. నిఘంటుకోసం పరుగెత్తి అర్థాలు వెతుక్కోవలసిన మారుమూల పదాలు అక్కర్లేదు, మామూలు మాటలతో ఏభావాన్నైనా స్ఫురణకు వచ్చేట్లు చెపితే చాలు. మిగతా పని సంగీతం పూర్తి చేస్తుంది.

ఇంకొక విషయం పాటకి పల్లవి ప్రాణం. ఆ పల్లవి ఎంత క్లుప్తంగా, ఎంత చిన్నదిగా ఉంటే, పాటని అంత బలంగా లాగుతుంది. శాస్త్రిగారి పాటల్లో, సంగీతం నిర్వహించవలసిన పాత్రను, పూర్తిగా నిర్వహించడానికి అవకాశం ఉంటుంది. ఆయన విరామాలు, విశ్రాంతి స్థలాలు దొరుకుతాయి. అందుచేత ఆయన పాటపాడే గాయకుడు మాటలబరువుతో అలసిపోడు ఆయన పాటల్లోని మాటలు, నాదసౌరభాన్ని పీల్చుకొని అనుకోని అందాలు అందిస్తాయి. నిజానికి "నారాయణ నారాయణ! అల్లా! అల్లా!" మామూలు మాటలే. ఆమాటలే సహజ సంగీత కవచంతో మనసుల్లోకి చొచ్చుకుపోయి, అక్కడ అర్థాలకి కొత్త రూపాలతో విచ్చుకుంటాయి. అందుకే శాస్త్రిగారి పాటలు. అవి పుస్తకాల్లో పుటలమధ్య నిస్సత్తువగా కూర్చోవు. అవి ఎగిరి గాయకుల గళాల్లో కాపురం ఉంటాయి.

---

దేవులపల్లి వారికి సన్మానం

కవితా లోకానికే సన్మానం

శుభాకాంక్షలతో

---శ్రీమతి బొమ్మ హేమాదేవి

రచయిత్రి.



# ఆనంద విరాళి

—ఎల్లోరా

మాటకు వెన్నెల పూసినరోజు
పాటకు మల్లెలు నవ్వినరోజు
కృష్ణపక్షంలో సైతం వెలుగు పందిళ్లు వేసి
తెలుగులకు కవితా సమారాధనం చేసినరోజు
లతకు గంధాలు అద్ది పూవులో పూవులా
ఆకులో ఆకులా అంతటా కమ్మని
విందుల భావకవితా మధురిమ అయి
ఆనందాన్ని అందలం ఎక్కించినరోజు
ఆనాడు పాట రాసి "పాడి" వినిపించావు-
నేడు "రాసి" వినిపిస్తున్నావు-
భావితరాల గొంతులో షెల్లీలా
భావకవితల పాలవెల్లిలా !
ప్రస్తుతాన్ని గతంలో మీటలేకున్నా
పాటల్లో నేటిని గుండెలో
విపంచిని మీటుతున్నరోజు !
మీపాటల తోటలో ప్రగతికోయిలలు
గళమెత్తి పాడుతున్నాయి
మీరసవాదానికి జేజేలని !
మీర సహృదయానికి జై జై అని !!
అందుకే ఆ భావకవితాపితామహునికి నివాళి !
ఈరోజు నాకవితా "విపంచి"
మీటిన ఆనంద "విరాళి" !



# కృష్ణపక్షంలో వెన్నెల కృష్ణశాస్త్రి

—వేలూరి సహజానంద

అమావాస్యచీకట్లు అలముకొన్న తెలుగు కవితాకాశంలో, కృష్ణపక్షంలో నిండు పున్నమిని ప్రకాశింపజేశారు కృష్ణశాస్త్రి గారు. తెలుగుతోటలో ఒక మత్త కోకిల పలికింది. మృదువుగా పలికింది. ఫెళఫెళార్భటులు లేవు. సింహగర్జనలు లేవు హాహాకారాలు లేవు. బొట్టుకొట్టుకుపోయిన రచనారీతులను కదిలించి, కొత్త భావావేశంతో శాస్త్రిగారు వాటికి ప్రాణం పోశారు. శాస్త్రిగారి కలంతాకగానే కవితారీతులు నిద్రలోంచిలేచి, కళ్లు నలుపుకొని, చూపులు చూడటం మొదలుపెట్టినయ్. శతాబ్దాల పరాధీనత ఫలితంగా, ఇతర రంగాలతోపాటు, కవితాసీమ కూడా కళావిహీనమైపోయింది. బహిరంగంగావున్న కవితారీతుల ఆకారాలను పట్టుకొని వ్రేళ్లాడాయ్ ప్రాణంలేని శరీరం అయింది. స్వాతంత్ర్యఉద్యమ చైతన్యం ఉదయించాక, కవితకూడా మెల్లమెల్లగా మేల్కొన్నది భావనలో ఒకకొత్త ఆవేశం, కొత్త స్పందం, ఆంతరంగిక అనుభవాల్లో కొత్తలోతులు, జడత్వం నుంచి బైటపడిన హృదయపు కొంగ్రొత్త హావభావాలు లేవు...ఇవన్నీ శాస్త్రిగారి కవితలో కనిపిస్తాయ్. పావన గోదావరిలో ముంచిన పాళీ వారిది. 'కొత్త' ను చెప్పాలంటే; కొత్త' గా చెప్పాలంటే, భాషపై దౌర్జన్యం చేయవలసిన అవసరం లేదు అని వారి కమ్మనికవిత్వం రుజువుచేస్తుంది. తెనుగు మాటల తేనెపట్టు వారికవిత 'ఆకులో ఆకునై, పూవులో పూవునై' గీతం ఆరోజుల్లో పలుకనిగొంతు లేదేమో! కొత్తకవితలు చాలామందికి ఆబాణి అక్షరాభ్యాసమైంది. శాస్త్రిగారి గీతాలు చదివిన కవులుకొందరు, అరె, ఈపాదాలు శాస్త్రిగారివై పోయినయే అని పాపోయి వుండవచ్చు. భావంలో, భాషలో, ప్రకటనలో తెలుగుతనానికి అంతదగ్గరగా

V.R. NARLA MEMORIAL LIBRARY D.P.R. Acc.

Acc No. 11566

వున్నారు కాబట్టే, వారిరాకకు ఇట్టే తెరచుకున్నయే తెలుగుతలపులు. తెలుగు తలుపులు, శాస్త్రిగారి వలన, మధుర కవితద్వారా మధుర సంగీతానికి కూడా మంచి రోజులువచ్చునయ్. వారిగీతం గీతమే, వారి వ్యక్తిత్వంలోనూ, వారి సాహిత్యంలోనూ ఒకవిశేషం కనబడుతుంది కాళ్లక్రింద వున్న పాతను ఖండించి కాదు ముందుకుపోయేది, ఆపాతను కొత్తలోకి పరివర్తన చెందేట్టు చేసుకోవాలి అనేది వారిదర్శనలో కనిపిస్తుంది. కాళ్లక్రింద మోపుగావున్న నేలను తవ్వివేయటం నేలనువిడిచిన సామే అవుతుంది. అందుకేనేమో, వారువ్రాసిన, మాట్లాడినా, మౌనంగా వున్నా, పారుష్యం వుండదు విషయంకొత్తది, భావంకొత్తది, రీతికొత్తది, భాష కొత్తది, కాని 'నరుకుడు' వుండదు పద్మంవిచ్చుకున్నంత ప్రశాంతంగా విచ్చుకుంటయ్ వారి కవితాకుసుమాలు, పాతమోడులు కొత్తగా చిగురిస్తాయ్. పాత ఆకులను రాల్చుకొని, కొత్త చివుళ్లువేస్తయ్. సంప్రదాయమంటె, నిజానికి గతం అనికాదు, ప్రతిభయే సంప్రదాయం. వారిది పాతవాదస్తమూ కాదు కొత్తవాదస్తమూ కాదు. ఆవిధంగా చూసినప్పుడు, శాస్త్రిగారిలో గతవర్తమానాలు ప్రతిభతో సమన్వితమైనట్టుతోస్తుంది. పండిత వంశంవల్ల లభించిన సాహితీ పారంపర్యాన్ని స్వయం ప్రతిభలో మేళవించి, ఆవిధంగా సంప్రదాయానికి నవ్యత్వానికి మధ్య వంతెనఅయ్యారు. ఎందరో ఆ వంతెనపై సాగిపోయారు. వారిని వేషంలో, భాషలో, కవితలో అనుకరించినవారువున్నారు. కాని శాస్త్రిగారు శాస్త్రిగారే. వారిసాహిత్యంలో 'మానవత' అంతర్లీనమై, క్రమంగా పరిణతిచెందినట్టు తోస్తుంది. ఆ కవితలు చదువుతుంటే, ఒక సెలయేటి ఒడ్డున, ఒక జీర్ణదేవాలయ ప్రాంగణాన, అలాగే మల్లె వెన్నెల పందిరిక్రింద — వున్నట్టు, ఏవేవో మధుర, విషాద, ఆత్మీయ అనుభవాలను మించినట్టు వుంటుంది. రచనలోగాని, దర్శనంలో గాని ఏఒక ప్రత్యేక పరిమితవర్గానికి వారు చెందక పోవటం వారిప్రత్యేకత.

శాస్త్రిగారు అంకవు సాహితీబంధవు నవ్యాంధ్రకవితా చరిత్రలో వారిది మధురమైన అధ్యాయం. ప్రణయంనుంచి భక్తివరకు మెట్లువేసిన వారి మధుర కవిత తెలుగునోట మరింత మరింత పలుకుతూనే వుంటుంది.

V.R. NARLA D.P.R.L. Acc. No.

# Leather Industries Development Corporation of Andhra Pradesh Limited. Hyderabad

**( A State Government Undertaking )**

**3-6-150, Himayatnagar, Hyderabad.**

*

**LIDCAP** The long lasting footwear for economy & comfort.

**LIDCAP** Rededicates itself to the service of the cobbler community, offering them succour and sustenance at every oppotunity.

**LIDCAP** Unique plans, schemes for all skilled and semi skilled cobblers. End exploitation by middle-men-Supply materials, bunkers etc., prosperity and new life.

**LIDCAP** Tanning Programme, Self Emyloyment Sehemes, Raw material depots.

ద్వారానికి తారామణి హారం - కవులకు ఆయన మణిహారం

దేవులపల్లి వారి సన్మాన సందర్భంలో మా శుభాకాంక్షలు

**నేషనల్ ఆర్ట్ పిక్చర్స్**

**రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.**

---

భావకవితా పితామహుడు శ్రీ కృష్ణశాస్త్రి గారి

సన్మాన సందర్భంలో మా శుభాకాంక్షలు

**గోల్కొండ మినరల్ ప్రైవేట్ లిమిటెడ్**

**1-10-249/1, అశోక్‌నగర్,**

**హైదరాబాద్ - 500 020.**

**LIFE CAN HAVE A SERIES OF UPS A DOWNS, YOU NEVER KNOW!**

**Take guard under any of ANDHRA BANK's multiple schemes.**

| | |
|---|---|
| GRUHAKALPA: | for a roof of your own ! |
| JANASAHAYA: | to bridge your needs ! |
| KARSHAKA SAHAYA: | for the farmers ! |
| SAMRAKSHA: | for regular income ! |
| SAMKSHEMA: | for security ! |
| KALPATARUYU: | an eye on the future ! |
| BHAGYALAKSHMI: | for the busy housewife! |
| KIDDY BANK: | for the tiny tots! |

For details please contact your nearest branch of Andhra Bank.

"ANDHRA BANK" - The Bank responsive to peopl's needs.

**The Andhra Bank Ltd.,**
**Central Office : Sultan Bazar,**
**HYDERABAD - 500 001.**

**O. SWAMINATHA REDDY**
*Chairman*

With best compliments from:

# VIDYUT STEEL LIMITED

(A JOINT VENTURE OF A. P. I. D. C.)

*Manufacturers of:*

**Manganese Steel Castings, Alloy Steel Castings**
**Ni-hard Castings & Centrifugal Castings.**

*Regd Office:*

**6-2-953, Khairatabad,**
**Hyderabad-500 004.**

*Works:*

**Plot Nos. 8 & 9 B,**
**Industrial Development Area,**
**Patancheru, Medak Dist. A. P.**
Phone : 36

Phones :
Mg. Director : 36399 Offi.
,, : 220133 Res.
Office : 220533
: 221195

కృష్ణశాస్త్రి కవిత్వంలో తీయదనం

Dr. BRAOU LIBRARY

ఆంప్రో బిస్కెట్లలో కమ్మదనం

శుభాకాంక్షలతో

# AMPRO FOOD PRODUCTS

Manufacturers of : QUALITY BISCUITS.

**P-5, Uppal Road, Uppal,**

**Hyderabab-500 007.**

Grams : "AMPRO"

Phone : 44583
(4 lines)

Dr. BRAOU
LIBRARY

BCi

# Andhra Pradesh State Road Transport Corporation.

We strive to achieve on WHEELS not just performance par excellence - but,

* Bringing people together.
* Extending frontiers of knowledge.
* Unfolding and sharing new experiences in management and maintenance.
* National integration is an essential aspect of our operations.
* Reaching out to touch the lives of millions of people.
* Through extensive, inexpensive transport.
* Development communications in backward and Tribal areas.
* Creating employment.
* Nurturing Ancillaries.
* WE ARE PROUD OF OUR ACHIEVEMENT IN THE PAST AND WE FACE THE FUTURE WITH CONFIDENCE.

REMEMBER

## Andhra Pradesh State Road Transport Corporation.

ALWAYS [illegible] LE AND CONVENIENT SERVICES [illegible] HE CLOCK TO ITS COMMUTERS.

BC

AOUA105BL46

# The Message of the Morrow

1. India's Granary in the South is slowly rallying round from a grievous blow inflicted upon by the most gruesome cyclone in living memory on a Black Saturday in November last year. The total cropped area damaged in the affected districts is quite immense, about 36.04 lakh acres.

2. The agriculturist is the focal point of relief measures amounting to about Rs. 7.75 crores. A subsidy of Rs. 500 each will be given to the tobacco barns damaged. Work cattle as well as milch cattle will be supplied in the affectd districts, in addition to poultry and pigs under the Small Farmers Development Agency pattern.

3. Students in the tidal waves affected areas have been exempted from the payment of the special fees and examination fees. Free supply of text books has also been arranged.

4. For the replacement of fishermen's crafts lost and repairs to the crafts damaged due to the cyclone, a sum of Rs. 1.28 crores has been placed at the disposal of the Collectors of Krishna, Guntur, West Godavari, East Godavari, Nellore, Prakasam and Visakhapatnam.

5. An amount of Rs. 1.62 crores has been sanctioned as part of relief to the weavers. A sum of Rs. 150 will be given to each affected weavers towards repairs of looms, in additions to the supply of yarn worth Rs. 100.

---

Issued by the Director of Information and Public Relations
Department: Hyderabad-A.P.

33/77-78

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపత్రిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA105B146 |
| పుస్తకం పేరు | రేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి షష్ట్యబ్దిప్రత్యేక సంచిక |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | Yes |
| వెనుక అట్ట | Yes |
| మొత్తం పేజీలు | 61 |
| పెద్ద సైజు పేజీలు | No |
| ఖాళీ పేజీలు | No |
| లేని పేజీలు | No |
| తయారు చేసినది | [illegible] |
| పేజీలు విడదీసినది | Vedavathi |
| స్కాన్ చేసినది | Nagamani |
| పరీక్ష చేసినది | SARANYA |
| పేజీలు పరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | Good |